



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 12-07-2023 సంపుటి : 04 సంచిక : 272 పేజీలు : 8 వెల : రూ 3-00

# పిసిసి మౌన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి.

### -కాంగ్రెస్ పిలుపునిచ్చిన డిసిసి అధ్యక్షులు యం సుధాకర్ బాబు.



కర్నూలు జూలై 11 విభారె న్యూస్. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు చేపట్టిన మౌన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ అనుబంధ సంస్థల సమావేశంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ పై బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్ర పూరిత విధానాలకు నిరసనగా ఏఐసీసీ వారి సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు సారధ్యంలో రేపు అనగా 12-7-2023వ తేదీ ఉదయం 10 గంటల నుండి విజయవాడ ధర్నా చౌకు నందు మౌన సత్యాగ్రహ దీక్ష కార్యక్రమమునకు కర్నూలు జిల్లా నుండి కాంగ్రెస్ శ్రేణులు హాజరై సంఘీభావం ప్రకటించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు కాంగ్రెస్ శ్రేణులను కోరారు.అలాగే అనుబంధ సంస్థలు జిల్లా మరియు మండల కమిటీలను వారంలోగా పూర్తి చేయాలని కోరారు.అలాగే ప్రజా సమస్యలపై పోరాడాలని తెలియజేస్తూ కేంద్రంలో మోడీ రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక కక్ష సాధింపు చర్యలతో అధికార దర్పంతో రాహుల్ గాంధీ కి రాజ్యసభ సభ్యత్వం రద్దు చేయించి అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించారని మోడీ ఒక నియంతల వ్యవహరిస్తున్నాడని దేశ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికలలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని రెండు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన అమిత్ షా లాంటి వారికి కేంద్రంలో కీలక పదవులు కట్టబెట్టి కక్ష సాధింపులు చేయిస్తున్నారని మీ పతనం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో ప్రారంభమైందని హెచ్చరించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ దేశంలో కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పాలన సాగించాయని కానీ నేడు రాహుల్ గాంధీ పై సిబిఐ కేసులు అక్రమంగా బనాయించారని కానీ రాహుల్ గాంధీ ఇలాంటి తాటాకు చప్పుళ్ళకు భయపడకుండా ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి లారీలలో వందల కిలోమీటర్ల ప్రయాణం చేసి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్,డిసిసి ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ గుప్త ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఓ బి సి సెల్ జిల్లా అధ్యక్షులు ఖాసీం వలి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అహమ్మద్ నూర్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సజ్జాద్ హుస్సేన్, సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, సేవాదళ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత, కాంగ్రెస్ నాయకులు డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ నగర అధ్యక్షులు చంద్ర శేఖర్, నాగ శేషు, లాజరస్, హోలగుంద అమానుల్లా, వశిబాషా, ఐఎన్టీయూసీ బి టి స్వామి, వెంకటేశ్వర్లు మహిళా కాంగ్రెస్ పి రాధిక, ఏం మాధవి, పి ఆశాలత, మైత్రి మొదలగు వారు పాల్గొన్నారు.

# అమరావతిపై విచారణ డిసెంబర్‌కు వాయిదా

### అత్యవసర విచారణకు ధర్మాసనం నిరాకరణ
### ప్రతివాదులందరికీ నోటీసులు పంపాలని సూచన



న్యూఢిల్లీ,జూలై11: సుప్రీంకోర్టులో జగన్ సర్కార్‌కు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమరావ తిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరిం చింది. అత్యవసరంగా విచారణ చేపట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనలను సుప్రీం ధర్మాసనం తోసి పుచ్చింది. అమరావతి రాజధానిపై దాఖలైన పిటిషన్ల విచారణ ఈ ఏడాది డిసెంబర్‌కు వాయిదా వేసింది. ఆ లోపు ఈ కేసు విచారణ సాధ్యం కాదని సుప్రీంకోర్టు ధర్మా సనం స్పష్టం చేసింది.కేసు అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఏపీ ప్రభుత్వం తరఫున మాజీ అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ కోరారు. అత్యవసరంగా విచారణ సాధ్యం కాదని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాస నం తేల్చి చెప్పింది. ఆగస్ట్ నుంచి నవంబ ర్ వరకూ రాజ్యాంగ ధర్మాసనాలు ఉన్నందున అత్యవసర విచారణ సాధ్యప డదని స్పష్టం చేసింది. అమరావతి కేసుపై వాదన లు వినిపించేందుకు 3 గంటల సమ యం కావాలని సీనియర్ న్యాయవాది కేకే వేణు గోపాల్ కోరారు. అయితే ప్రతివాదు లందరికీ నోటీసులు పంపే ప్రక్రియ పూర్త యిందా అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రతివాదుల్లో ఇద్దరు చనిపోయారని అమరావతి రైతుల తరఫు న్యాయవాదులు వెల్లడించారు. చనిపోయినవారిని జాబితా నుంచి తొలగించాలని ఏపీ ప్రభుత్వం కోరింది. చనిపోయినవారిని జాబితా నుంచి తొలగించినట్టయితే మిగిలిన అందరికీ నోటీసులు అందినట్టేనని వెల్లడించింది. ఇంకా మరికొందరికి నోటీసులు అందలే దని అమరావతి రైతుల తరఫు న్యాయ వాదులు చెప్పారు. నోటీసులు అందని ప్రతివా దులందరికీ నోటీసులు పంపాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ అప్పీల్‌ను లీడ్ మ్యాట ర్‌గా పరిగణిస్తూ తదుపరి విచార ణను ఈ ఏడాది డిసెంబర్‌కు వాయి దా వేసింది. అమరావతిపై తదుపరి చట్టాలు చేయడానికి వీల్లేదని హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చి రిట్ ఆఫ్ మాండమస్ ప్రకటి ంచింది. అయితే చట్టాలు చేయడానికి వీల్లేదని ప్రకటించడం .. తమ అధికారాల్లో జోక్యం చేసుకోవడమేనని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. అయితే హైకోర్టు తీర్పు వచ్చిన వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించలేదు.ఆరు నెలల ఆలస్యంగా సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసింది. వేగంగా విచారణ చేయాలని పదే పదే ఏపీ ప్రభుత్వ లాయర్లు సుప్రంకోర్టును కోరారు. అయితే విచారణ అంతకంటే ఎక్కువగా ఆలస్యమవుతోంది. గతంలోనే జూలైకు వాయిదా పడటంతో ఏపీ ప్రభుత్వానికి నిరాశ ఎదురయింది. తీర్పుపై స్టే వస్తే రాజధానిని విశాఖకు మార్చాలని సీఎం జగన్ అనుకున్నారు.

# గంగమ్మ తల్లికి101 బిందెలతో జలాభిషేకం

### బోనాల సమర్పణ

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 11 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలో వెలిసిన గంగమ్మ తల్లి కి బోనాల పండుగ సందర్భంగా మంగళవారం అధిక సంఖ్యలో మహిళలు భాజా భజంత్రీల మంగళ వాయిద్యాల నడుమ వకులా నది నుండి 101 బిందె నీళ్లు తెచ్చి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ అందరికీ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, వర్షాలు కురిసి పాడిపంటలు బాగా ఉండాలని గంగమ్మ తల్లిని కోరుతూ బోనాలు భక్తిశ్రద్ధలతో సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు చెదలదిన్నె రమణ, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.



### ఆషాఢ మాస మంగళవారంను పురస్కరించుకుని శ్రీ సుంకులమ్మ అవ్వకు శాకాంబరీ అలంకరణ.



ఎమ్మిగనూరు టౌన్ జూలై 11 విభారె న్యూస్.ఆషాఢ మాసం మంగళవారంను పురస్కరించుకొని మెయిన్ బజార్లో వెలసిన శ్రీ సుంకులమ్మ దేవాలయంలో శ్రీ సుంకులమ్మకు కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో శాకాంబరి అలంకరణ నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ పూజారి కుటుంబ సభ్యులు అమ్మవారికి అభిషేకం, అర్చన, వివిధ రకాల పూజలు నిర్వహించి అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు. అనంతరం మహా మంగళ హారతిని నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అమ్మవారిని శాకాంబరి అలంకరణలో దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ యొక్క మొక్కులు తీర్చుకొని అమ్మవారి కృపకు పాత్రులైనారు.

# కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఎం పార్టీ చేపట్టిన మహా పాదయాత్రకు సంపూర్ణ మద్దతు ఇస్తాం.

కర్నూలు, జులై 11విభారె న్యూస్ : రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ప్రకటనకర్నూలు జిల్లా వెనుకబాటుకు పాలకుల నిర్లక్ష్యం.రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల విమర్శకర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధి, సాగునీరు తాగునీరు ప్రాజెక్టుల నిర్మాణం, యువత ఉపాధి కల్పించాలని కోరుతూ జూలై నెలలో సిపిఎం పార్టీ చేపట్టిన జీపు జాతలకు, మహాపాదయాత్రకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని ఈరోజు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధిపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మద్దతు తెలిపారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దేశాయ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్ తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు జగదీష్, బీసీ సంఘం నాయకుడు శేశిపని, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునియప్ప కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పుల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లా నుండి రాజకీయంగా అత్యున్నత పదవులు ప్రధాన మంత్రి రాష్ట్రపతి కేంద్ర మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో పదవులు అలంకరించినప్పటికీ పాలకుల స్వార్థ బుద్ధితో కర్నూలు జిల్లా వెనుకబాటు కు గురైందని, రాష్ట్ర విభజన, జిల్లా విభజన అనంతరం ఎలాంటి ఆదాయ వనరులు లేక సాగు, తాగునీరు , పారిశ్రామికంగా విద్యా, వైద్య, పరంగా వెనకబడిపోయిందని వారు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేసి పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని వలసలు ఆపాలని, జిల్లా సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం 8 వేల కోట్లు కేటాయించి వేదవతి రిజర్వాయర్ నిర్మాణం, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం, ఆర్డీఎస్ కాల్ కుడి కాలువ పూర్తిచేయాలని హంద్రీనీవా ద్వారా 16 చెరువులకు నీళ్లు నింపాలని తద్వారా 4 వేల ఎకరాలకు సాగునీరు అందించి వలసలు ఆపే విధంగా కృషి చేయాలని, యువతకు ఉపాధి కల్పించే దిశగా ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్, రైల్వే వ్యాగన్ వర్క్ షాపు



నిర్మాణం లాంటివి చేయాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. మూడు రాష్ట్రాలకు తలమానికగా ఉన్న కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరహాలో అభివృద్ధి చేయాలని అందుకు నిధులు మంజూరు చేసి క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగా అభివృద్ధి కోసం యూనివర్సిటీలకు నిధులు, కోర్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రైతులు పండించిన పంటలకు గిడ్డంగులు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు మన్సూర్ రెహమాన్ ఆర్థికవేత్త, విశ్రాంత అర్థశాస్త్ర ప్రొఫెసర్ మాట్లాడుతూకర్నూలు జిల్లాలో ఉన్న 26 మండలాల్లో 6 మండలాలు మినహా మిగతా మండలాలన్నీ వ్యవసాయపరంగా పారిశ్రామికంగా పర్యాటక విద్యా వైద్యం లందు వెనుకబడి ఉన్నాయని లెక్కలతో సహా వివరించారు. కెసి కెనాల్ మన జిల్లా నుండి పోతున్నప్పటికీ నంద్యాల జిల్లాకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. కర్నూలు జిల్లా విభజన అనంతరం అభివృద్ధి కేంద్రాలన్నీటిని చెప్పారు. కర్నూలు జిల్లాలో పేరుకు మాత్రం క్లస్టర్ యూనివర్సిటీ రాయలసీమ యూనివర్సిటీ ఉర్దూ యూనివర్సిటీ త్రిబుల్ ఐటీ లో ఉన్నప్పటికీ వాటికి నిధులు కేటాయించకుండా అభివృద్ధికి నోచుకోకుండా భవనాలు లేక, తగినంత సిబ్బంది నియామకాలులేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు.నైసర్గిక స్వరూపాన్ని బట్టి జిల్లాలను విభజన చేపట్టాలి.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ .ఎన్. రసూల్ మాట్లాడుతూ జిల్లా విడిపోయిన తర్వాత ఎలాంటి ఆదాయం మార్గం లేదు ప్రాజెక్టులు పరిశ్రమలు మన జిల్లాకు ఏమీ లేవని చెప్పారు. ఫారెస్ట్ ను కూడా కర్నూలు జిల్లాకు కేటాయించాలని, మంత్రాలయం నుండి కర్నూలుకు రైల్వే లైను ఏర్పాటు చేయాలని, జొన్నగిరి ప్రాంతంలో వజ్రాలు బంగారు గనులు ఉన్నాయి వాటిని అభివృద్ధి చేయాలి, ఆధ్యాత్మిక కేంద్రాలైన ఎల్లార్తి దర్గా, ఆదోని ఎల్లమ్మ కొండ కేతవరం శిలా శాసనాలు లాంటి అభివృద్ధి చేసి టూరిజం కోసం సుంకేసుల వద్ద ఓటింగ్ ఫిష్ స్పాట్ లాంటి వాటితో పాటు విజయవనం నగరవనం దూపాడు వద్ద నగరవనం ఆలూరు వద్ద జింకల పార్కు లతోపాటు పశ్చిమ ప్రాంతం ప్రజలు వలసలు పోకుండా టమాటో జ్యూస్ సాస్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని సూచించారు.జగదీష్ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు...జిల్లా సమగ్ర అభివృద్ధికి టిడిపి అన్ని విధాల సహకరిస్తుంది. సిపిఎం పార్టీ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ఏ కార్యక్రమాలు చేసిన టిడిపి ముందుండి సహకరిస్తుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యూనియన్ నాయకులు శేషఫణి ప్రాంతాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉంది ప్రశ్నించే తత్వం ఉన్నప్పుడే రాజకీయ నాయకుల దృష్టి సారిస్తారని నైసర్గిక పరిస్థితులకు అనుగుణంగా విభజన జరగలేదని ఎన్నికల ప్రణాళికల్లో కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించేలా కృషి చేయాలన్నారు. ఇతర రాష్ట్రాలకు రోడ్డు, రవాణా, రైలు మార్గాలను తొలగించి అన్ని ప్రాంతాలకు చేరే విధంగా చేయాల్సిన అవసరం ఉంది.వ్యవసాయ అభివృద్ధి చెందితేనే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుంది.ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప.పాలకులు వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి సారించకపోవడం వల్లనే విద్య వ్యవసాయం వైద్య పరంగా వెనుకబడి ఉందని చెప్పారు. సాంస్కృతిక రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులుఎం.పీ. బసవరాజు. కర్నూలు జిల్లాలో సాంస్కృతిక రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం విద్యా ఆరోగ్యం రవాణా ప్రాజెక్టులు అభివృద్ధి కోసం రాజకీయ నాయకులను నిలదీయాలి. అన్ని రంగాలకు ప్రాధాన్యత అయిన ఇచ్చినప్పుడే అభివృద్ధి సాధ్యం అన్నారు.అన్ని రాజకీయ పార్టీలు ఒకే అజెండాగా ముందుకు వెళ్లాలి.కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు.అన్ని రాజకీయ పార్టీలు ఒకే అజెండాగా ముందుకు వెళ్లాలి అంటరానితరం నిరక్షరాస్యత ఉండడం వల్లనే చాలా గ్రామాల్లో దళితులు వెనుకబడి ఉన్నారని చెప్పారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత సంఘం నాయకులు కొమ్ముపాలెం శ్రీనివాసులు..డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనివాసులు, పట్టణ పోరా సంక్షేమ సంఘం నాయకులు ఈ పుల్లారెడ్డి , వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కె.వి నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీఎస్ రాధాకృష్ణ, సిఐటియు సీనియర్ నాయకులు రామాంజనేయులు, సిపిఎం ఓల్డ్ సిటీ న్యూ సిటీ కార్యదర్శి రాజశేఖర్, రాముడు తదితరులు ప్రసంగించారు.

# సంపాదకీయం

బుధవారం 12-07-2023

## 4 లక్షల మందికి పైగా విచారణ ఖైదీలు

మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రధానంగా నాలుగు స్తంభాల ఆధారంగా మనుగడ కొనసాగిస్తున్నది. వాటిలో మొదటి స్తంభం పార్లమెంటు, శాసన సభలు. ఈ చట్ట సభల ద్వారా చట్టాలను రూపొందించి పాలనా విధానాలకు రూపం ఇస్తారు. రెండవ స్తంభం కార్యనిర్వాహక వ్యవస్థ.చట్ట సభలైన పార్లమెంటు, శాసన సభలలో ఆమోదింపబడిన విధానాలను అమలు చేయడం కార్యనిర్వాహక వ్యవస్థ విధి. మూడవ స్తంభం న్యాయ వ్యవస్థ ప్రభుత్వాలు రూపొందించే చట్టాలు, నిర్ణయాలు, వాటి అమలు రాజ్యాంగ నిబంధనల పరిధిలో ఉన్నా యో లేదో, రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలకు లోబడి ఉన్నాయో లేదో సమీక్షించటానికి ఏర్పాటు చేసిన వ్యవస్థ న్యాయ వ్యవస్థ. భారత దేశ న్యాయ వ్యవస్థలో భాగంగా 26 జనవరి 1950న స్థాపించబడిన సుప్రీంకోర్టుతో సహా హైకోర్టులు, జిల్లా, మునిసిపల్, గ్రామ స్థాయిలలో సబార్డినేట్ కోర్టులు పని చేస్తాయి.ప్రజాస్వామ్య మూల స్తంభాలలో నాల్గవది, చివరిది వార్తా వ్యవస్థ అయితే భారత ప్రజాస్వామ్య వ్యవస్థ మూలస్తంభాలలో ఒకటైన న్యాయ వ్యవస్థ సత్వర న్యాయాన్ని అందించడంలో విఫలమవుతుందన్న విమర్శలు తరుచూ వినబడుతుంటాయి. వంద మంది నేరస్థులు తప్పించుకున్నా ఫర్వాలేదు కానీ ఒక్క నిర్దోషి కూడా శిక్షింపబడకూడదు అన్న మౌలిక సూత్రం ఆధారంగా పని చేసే మన న్యాయ వ్యవస్థ ఆలస్యంగా అందించే న్యాయం, న్యాయ నిరాకరణతో సమానం అనే విషయాన్ని కూడా స్ఫూర్తిగా తీసుకుని పని చేస్తే బాగుంటుంది.సాధారణంగా మనం న్యాయ స్థానాలలో న్యాయ దేవత ప్రతిమ ఒక చేతిలో త్రాసు, మరో చేతిలో కత్తి, కళ్ళకు గంతలు కట్టబడి ఉండటాన్ని గమనిస్తాము. ఇవి న్యాయ దేవతకు చిహ్నాలుగా 16వ శతాబ్దం నుండి మనుగడలో ఉన్నాయి. ఆమె కళ్ళ గంతలు ప్రతీకాత్మకం.ఒక వ్యక్తి జాతి, లింగం, సంపద, అధికారం లేదా న్యాయాన్ని ప్రభావితం చేసే ఇతర అంశాలను న్యాయ దేవత చూడదని, ఆమె నిష్పక్షపాతంగా ఉంటుందని, మనుషుల్లో విభేదాలకు/ వ్యత్యాసాల పట్ల గుడ్డిగా ఉంటుందని అర్థం. సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకుని పక్షపాతం లేకుండా న్యాయం అందజేయబడుతుంది అని అర్థం. కత్తి ఎప్పుడూ త్రాసు కంటే కింద భాగాన ఉంటుంది. ఎందుకంటే సాక్ష్యం తూకం వేసిన తర్వాత, అంటే నేరం రుజువైతేనే శిక్ష విధించబడుతుందనటానికి ఇది సూచన. అయితే అలానే ఉండాలనే నిబంధన ఏదీ లేకపోవడంతో న్యాయ దేవత ఒక్కో చోట ఒక్కోలా దర్శనమిస్తుంది. భారత న్యాయ వ్యవస్థలో ఒక వ్యక్తి జాతి, లింగం, ఆర్థిక స్థితిగతులు, అధికారం తదితర అంశాలు న్యాయ దేవతను ప్రభావితం చేయజాలవని, ఆమె దృష్టిలో అందరూ సమానమేనని, నిష్పక్షపాతంగా సాక్ష్యాధారాలను పరిగణనలోనికి తీసుకున్న తరువాతనే న్యాయం వెలువరిస్తుందని అంటారు.సమాజంలో పలుకుబడి గల వారు, సంపన్నుల కోసం న్యాయ స్థానాలు సెలవు దినాలలో సైతం పని చేసిన దృష్టాంతాలు చరిత్రలో ఉన్నాయి. 2002 నాటి గుజరాత్, గోద్రా అల్లర్లకు సంబంధించి తప్పుడు సాక్ష్యాధారాలను సృష్టించి ఉన్నతాధికారులను ఇరికించడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్ కేసు కోసం సెలవు దినం అయినప్పటికీ శనివారం, 1 జూలై 2023న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ప్రత్యేకంగా సమావేశమవడం అలాంటిదే. తొలుత సుప్రీంకోర్టులో ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సాయంత్రం 6:30 గంటలకు తీస్తా పిటిషన్‌ను విచారించింది. ఇద్దరు న్యాయమూర్తుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో త్రిసభ్య ధర్మాసనానికి కేసు బదిలీ అయింది.ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు బెంచ్ వెంటనే లొంగిపోవాలన్న గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. తీస్తా సెతల్వాద్‌కు ఏడు రోజుల మధ్యంతర రక్షణ కల్పిస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. చట్ట ప్రకారం మహిళగా ప్రత్యేక రక్షణ పొందేందుకు తీస్తా సెతల్వాద్ అర్హురాలని సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా వ్యాఖ్యానించింది. హైకోర్టు ఉత్తర్వులపై అప్పీలు చేసుకునేందుకు ఆమెకు సమయం ఇవ్వకపోవడం నిర్హేతుకమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. తీస్తా సెతల్వాద్ కేసులో సుప్రీంకోర్టు చూపిన ప్రత్యేక చొరవ, సాధారణ విచారణ ఖైదీల కేసులలో కూడా చూపగలిగిన నాడు మన న్యాయ వ్యవస్థ తప్పకుండా ప్రజల మన్ననలు చూరగొంటుంది.దేశంలోని వివిధ జైళ్లలో ఉన్న మొత్తం ఖైదీలలో దాదాపు 4 లక్షల మందికి పైగా విచారణ ఖైదీలు ఉండడం మన న్యాయ వ్యవస్థ నత్తనడకకు దర్పణం పడుతుంది. ఎందుకు సమాజంలో కేవలం పలుకుబడి గల నిందితులు మాత్రమే సత్వర న్యాయం పొందగలుగుతున్నారు? కోర్టుల దృష్టిని అంతగా ప్రభావితం చేయగల అంశాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే భారీ ఫీజులు వసూలు చేసే పలుకుబడి గల న్యాయవాదుల ద్వారా మాత్రమే సత్వర న్యాయం సాధ్యమవుతుందన్న విషయం మనకు బోధపడుతుంది. అయితే మధ్యాదాయ, స్వల్పాదాయ విచారణ ఖైదీలకు ఇంత భారీ మొత్తంలో ఫీజులు చెల్లించి ఖరీదైన న్యాయవాదులను నియమించుకోవడం సాధ్యమయ్యే పనేనా? దేశంలోని మొత్తం విచారణ ఖైదీలలో దాదాపు 60 శాతం మంది అట్టడుగు వర్గాలకు చెందినవారు కావడం గమనార్హం.అంటే వారి ఆర్థిక పరిస్థితి కారణంగా వారు విచక్షణకు గురవుతూ జైళ్లలో పడి మగ్గాల్సిందేనా? ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఏ రాజకీయవేత్తో, సెలబ్రిటీనో లేదా ధనవంతుడో అయితే ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారణ పూర్తవుతుంది. దేశంలో కొందరు ప్రముఖ న్యాయవాదులు రూ. 15 నుండి రూ. 20 లక్షలు ఫీజు వసూలు చేస్తూ సత్వరమే న్యాయ ప్రక్రియ పూర్తయ్యేందుకు దోహదపడుతున్నారు. అలా అని న్యాయవాదులందరూ అలానే ఉంటారనుకుంటే పొరబాటే. మన దేశంలో కక్షిదారు ఆర్థిక స్థితిగతులను బట్టి పూర్తి ఉచితంగా లేదా నామమాత్రపు ఫీజు తీసుకుని నిబద్ధతతో వ్యాజ్యాలు నడిపే న్యాయవాదులూ లేకపోలేదు. దేశంలోని వివిధ జైళ్ళలో ఉన్న ఖైదీలలో 77 శాతం మంది (4.27 లక్షలకు పైచిలుకు) విచారణ ఖైదీలు అని తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. నేరం మోపబడి విచారణ ప్రక్రియ పూర్తి కానందున జైలులో ఉండే నిందితులను విచారణ ఖైదీలు అంటారు. వీరిలో దాదాపు 60 శాతం మంది దళితులు, బలహీన వర్గాలకు చెందిన వారు. ఆందోళన కలిగించే మరో అంశం ఏమిటంటే దేశ వ్యాప్తంగా దాదాపు 50 లక్షల కేసులు పెండింగ్‌లో ఉండటం. ఒక పక్క సాధారణ విచారణ ఖైదీలు దశాబ్దాల తరబడి న్యాయం కోసం పడిగాపులు పడుతుండగా మరోపక్క రాజకీయవేత్తలు, సెలబ్రిటీలు, సంపన్నులు తమ అర్థబలం, పరపతి, పలుకుబడులతో సత్వరం న్యాయ ప్రక్రియను పూర్తి చేయించుకోగల్గుతున్నారు. ఈ నేపథ్యంలో ధన బలం, పలుకుబడి లేక జైళ్ళల్లో మగ్గుతున్న సాధారణ విచారణ ఖైదీల వెతలను గుర్తించిన సుప్రీంకోర్టు ఈ సమస్య పరిష్కారానికి, కోర్టులలో పెండింగ్ కేసులను తగ్గించేందుకు దిగువ కోర్టులకు జైలుకు బదులుగా బెయి లు లాంటి మార్గదర్శకాలను సూచించినప్పటికీ క్షేత్ర స్థాయిలో ఆశించిన ప్రగతి కనిపించడం లేదు.సమాజంలో పలుకుబడి గల రాజకీయవేత్తలు, సెలబ్రిటీలు, సంపన్నుల కోసం సెలవు రోజున కూడా పని చేసే కోర్టులు సాధారణ విచారణ ఖైదీల కోసం కూడా అదే ప్రక్రియను అవలంబించడానికి వారికి ఉన్న ప్రతిబంధకాలు ఏమిటో మరి! భారత న్యాయ వ్యవస్థలో భాగంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుతో సహా 25 హైకోర్టులు ఉన్నాయి.

# జగనన్న సురక్షకు విశేష ఆదరణ

### రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్



నంద్యాల నంద్యాల మా ప్రతినిధి జూలై 11 విభారె న్యూస్ :- మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు ఓ ప్రకటనలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం అయిన జగనన్న సురక్ష ప్రజలకు సహాయం చేయడానికి వాలంటీర్లు ప్రతి గడపకు . చేరుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించినట్లు తెలిపారు . ప్రజలకు అవసరమైన పథకాలు లేదా సర్టిఫికేట్‌లకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించడానికి ప్రభుత్వ అధికారుల తో పాటు గ్రుహ సారథులు. కౌన్సిలర్లు . ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వేను నిర్వహిస్తోందన్నారు .సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సచివాలయంలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ శిబిరాలు ధృవపత్రాలను పంపిణీ చేయడానికి, పౌరుల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఒక వేదికగా పనిచేస్తున్నాయని అన్నారు . జగనన్న సురక్ష కార్యక్రమం పట్టణంలో ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నిర్వహించామని అన్నారు . మిగిలిన వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమం వివరాలను వెల్లడించారు. 12 వతేదిన. కురువ పేట. శ్రీనివాస్ నగర్. పద్మావతి నగర్. సరస్వతి నగర్. గోపాల్ నగర్. 14 వ తేదీన పొన్నాపురం 1--2. ఎస్ బి ఐ కాలనీ. విశ్వనగర్. ఎన్ జీ ఓ కాలనీ. లలిత నగర్. సాయి బాబా నగర్. 19 వతేదిన. రైతు నగరం 1--2. ఎకలవ్య నగర్. సాయిబాబా నగర్. షాదిక్ నగర్. 21 వతేదిన. దేవనగర్ 2. విజయ పురి కాలనీ. గాంధీ నగర్. మూలసాగరం. జ్నానాపురం. ఎమ్ ఎస్ నగర్. 25 వతేదిన. బొమ్మలసత్రం. వెంకటాచలం కాలనీ. నలీమ్ నగర్ 1--2. నందమూరి నగర్. వైయస్ నగర్.. 27 వతేదిన. రామనాథ్ రెడ్డి నగర్. రోజా కుంట. అనకల పేట. పప్పుల బట్టి బజారు. తెలుగు పేట. ఉడుమార్పురం . దేవనగర్ 1. యందు జగనన్న సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

# వాట్సప్ పింక్ లింక్ పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలి

### నంద్యాల జిల్లా ఎస్పీ. రఘువీర్ రెడ్డి.




నంద్యాల మా ప్రతినిధి జూలై 11 విభారె న్యూస్ :- రోజురోజుకీ టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ సరికొత్త ఫీచర్స్, ఆప్షన్స్ తో మొబైల్స్, యాప్స్ అప్డేట్ అవుతూ ఉంటాయి. ఇదే అదునుగా భావించి సైబర్ నేరగాళ్లు వాట్సప్ పింక్ అనే లింకును వాట్సాప్ యూజర్లకు పంపిస్తారు. పొరపాటున ఆ లింకును క్లిక్ చేయగానే వాట్సప్ అప్డేట్ అవుతున్నట్లు గ్రీన్ కలర్ వాట్సాప్ లోగో బ్యాక్ గ్రౌండ్ పింక్ కలర్ లోకి మార్పు చెందుతుంది. అప్పటి నుండి మొబైల్ లో ఉన్న ఫోటోలు, వీడియోలు, కాంటాక్ట్ నెంబర్లు, బ్యాంకు వివరాలు, ఇతరత్రా వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చేరుతాయి. అనంతరం రిజిస్ట్రేషన్ కోసం అంటూ వ్యక్తిగత వివరాలను సేకరించి మొబైల్ నెంబర్ కు ఓటిపి ని సైబర్ నేరగాళ్లు పంపుతారు. మెసేజ్ వచ్చిన ఓటీపీని మొబైల్ నందు ఎంటర్ చేయగానే మన మొబైల్ పూర్తిగా సైబర్ నేరగాళ్ల చేత రిమోట్ కంట్రోల్ యాక్సెస్ చేయబడుతుంది, మీ మొబైల్ మీ నియంత్రణ కోల్పోయి సైబర్ నేరగాళ్ల చేత నియంత్రించబడుతుందని తెలిపారు.తర్వాత గంటల వ్యవధిలోనే బ్యాంకు అకౌంట్ లో ఉన్న నగదు మాయం అవుతూ వస్తుంది. మీ కాంటాక్ట్ నెంబర్లకు తరచుగా పింక్ వాట్సప్ లింక్ ఫార్వర్డ్ చేయబడుతూనే ఉంటుంది. మీ కాంటాక్ట్ నెంబర్లలో వాట్సాప్ వాడే మొబైల్ యూసర్లు అందరికీ వాట్సప్ పింక్ లింకు క్లిక్ చేసేంతవరకు ఫార్వర్డ్ అవుతూనే ఉంటుందని అన్నారు. ప్రజలు ఎవరైనా ఈ తరహాలో మోసపోయి ఉంటే వెంటనే సైబర్ సెల్ కంప్లైంట్ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి లేదా నంద్యాల సైబర్ సెల్ నెంబర్ 9154987034 కు ఫిర్యాదు చెయ్యండి. దయచేసి ప్రజలు గమనించవలసిన విషయం ఏమిటంటే వాట్సాప్ వంటి యాప్స్ ఏవైనా అప్డేట్స్ అయితే ప్లే స్టోర్ యాప్ స్టోర్ నందు మాత్రమే పొందుపరచబడి ఉంటాయి .ఈ విధంగా లింకు పంపించడం వంటివి జరగవని గ్రహించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మీరు అప్రమత్తంగా ఉంటూ మీ కుటుంబ సభ్యులను మీ స్నేహితులను కూడా అప్రమత్తం చేస్తూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులు పడకుండా జీవించాలని నంద్యాల జిల్లా ఎస్పీరఘువీర్ రెడ్డి ప్రజలకు సూచించారు.

# జగనన్న సురక్ష పేద ప్రజలకు అండగా

### కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్

కర్నూలు, జులై 11విభారె న్యూస్ : కర్నూలు నగరం లోని 2వ,7వ,18వ,49వ, వార్డుల్లో ఉన్న 5,18,44,125 వ సచివాలయలలో నిర్వహించబడిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో గౌరవ ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు మరింత చేరువుగా వారి కష్టాన్ని తీర్చుటకు సచివాలయలను పెట్టిన 100 కి 95 శాతం పూర్తి అవుతున్న ఇంకా ఆ పేద బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు,సర్టిఫికేట్ లు అందని వారికి మరింత మంచిని చేయాలనే లక్ష్యంతో సచివాలయంకి లబ్దిదారులు వారి సమస్యలు చెప్పుకోలేని ఇంకా ఉన్నారేమో అని గ్రహించి ప్రజలకు మరింత చేరువ చేయాలనే ధ్యేయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అని పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇన్కమ్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, వైస్సార్ ఆరోగ్య శ్రీ, రైస్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఫ్యామిలీ సర్టిఫికెట్... అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ ,,యం.ఆర్.ఓ ,వార్డ్ కార్పొరేటర్లు,వార్డ్ ఇంచార్జిలు,స్పెషల్ ఆఫీసర్, సచివాలయం సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు,పార్టీ ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వ్యతిరేకంగా నిరసన




నంద్యాల మా ప్రతినిధి జూలై 11. విభారె న్యూస్ :- కృష్ణానది పై ఐ కానిక్ బ్రిడ్జి తీగల వంతెన కు కేంద్రం ఆమోదం అన్యాయం జరిగిందని మంగళవారం నంద్యాల రీడింగ్ రూం సెంటర్ లోని . బాబు జగ్ జీవన్ రావ్ విగ్రహం చుట్టూ మానవహారంగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిలిచి కేంద్ర రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గట్కరీ కి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యకం చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు యం. వి. రమణారెడ్డి, కోటేశ్వరరావు, సి పి ఐ ( ఎం. ఎల్ ) ఆర్ ఐ నంద్యాల జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ లు మాట్లాడుతూ దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన ప్రాంతం రాయలసీమ, కేంద్ర ప్రభుత్వ గణాంకాలప్రకారమే నిత్యం కరువు, వలసలు ఉన్న ప్రాంతంగా రాయలసీమ అని తెలుపుతున్నాయని అన్నారు. , ఈ ఐ కానిక్ బ్రిడ్జి ( తీగల వంతెన ) వల్ల రాయలసీమకు ఎలాంటి ఉపయోగం లేదని, తీగల వంతెన బదులు బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మిస్తే సుమారు 70 టీ యమ్ సీ ల నీరు నిలిచి రాయలసీమ ప్రాజెక్టులకు అందుతుందని, కరువు, వలసలకు పరిష్కారం లభిస్తుందని, 167కే జాతీయ రహదారి మంజూరు వెనుక బడ్డ ఈ ప్రాంతానికి ఎంతో ఉపయోగమని వీటిని స్వాగతిస్తున్నామని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 25 వేల మందితో సప్తనది సంగమం సంగమేశ్వరం వద్ద నిరసన తెలిపడం జరిగిందన్నారు.తీగల వంతెన బదులు బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మాణం చేయాలని వివిధ రూపాల్లో కేంద్రం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. ఇటీవల కృష్ణానదిపై తీగల వంతెన నిర్మాణం కోసం కేంద్రం ఆమోదం తెలుపడం, జాతీయ రహదారుల సంస్థ రూపొందించిన డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్ ను ఆమోదం తెలపడం రాయలసీమ ప్రజల గుండెకోతకు కారణమైనది. తీగల వంతెన నిర్మాణంకు రూ.1.082 వేల కోట్లు, పర్యాటక అభివృద్ధికి రూ. 436.91 కోట్లు కేంద్రం మంజూరు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ రాయలసీమ వ్యాప్తంగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేస్తున్నామన్నారు.ఇప్పటికైన కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని తీగల వంతెన బదులు బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రమేష్, పాములేటి, గౌరీశంకర్, నరసింహ, ఈశ్వరయ్య, నాగన్న, సూరి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి గట్కరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# శ్రీశైలం రిజర్వాయర్ లో 120 టీఎంసీలు చోరి

### నంద్యాల జిల్లా ఎస్పీ .కి ఫిర్యాదు చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి

నంద్యాల మా ప్రతినిధి జూలై 11 విభారె న్యూస్ :-రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి అద్వర్యంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు శ్రీశైలం రిజర్వాయర్లో నీటి దొంగతనం గురించి నంద్యాల ఎస్ పి శ్రీ రఘువీరారెడ్డి గారికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బొజ్జా దశరథ రామి రెడ్డి నీటి దొంగతనం గురించి ఎస్ పి గారికి సవివరంగా వివరించారు.కృష్ణా, తుంగభద్ర నదులు ద్వారా సుమారు 2017 టి ఎం సి లో నీరు గత నీటి సంవత్సరం అనగా జూన్ 1, 2022 నుండి మే 31, 2023 వరకు శ్రీశైలం రిజర్వాయర్ కు చేరిందని బొజ్జా ఎస్ పి గారికి తెలిపారు. నీటి కేటాయింపులకు అదనంగా శ్రీశైలం రిజర్వాయర్ కు నీరు చేరిన సందర్భంలో కనీస నీటిమట్టం 854 అడుగుల పైన 60 టి ఎం సీ ల క్యారీ ఓవర్ రిజర్వుగా నీరు నిలువ ఉంచాలని చట్టం ఉందన్న విషయాన్ని వివరించారు. రాబోయే నీటి సంవత్సరంలో వర్షాలు ఆలస్యమైన, నీరు తక్కువగా వచ్చిన త్రాగు నీటి అవసరాలకు ఇబ్బంది లేకుండా, వ్యవసాయ పనులకు అవాంతరాలు కలుగకుండా ఉండటానికి ఈ చట్టం చేసారని వివరించారు.ఈ చట్టం ప్రకారం మే 31, 2023 నాటికి శ్రీశైలం రిజర్వాయర్లో 873 అడుగులు స్థాయిలో సుమారు 150 టి ఎం సీ ల నీరు నిలువ ఉండాలని గుర్తు చేసారు. కాని మే 31 2023 నాటికి రిజర్వాయర్ 808 అడుగుల స్థాయిలో 34 టి ఎం సీ ల నీరు ఉన్న వాస్తవ పరిస్థితిని తెలియచేసారు. రిజర్వాయర్ లో ఈ స్థాయిలో నీరు ఉంటే రాయలసీమ నీటిని పొందడానికి అవకాశం ఉండదన్న విషయాన్ని వివరించారు. చట్ట ప్రకారం ఉండాల్సిన నీటి నుండి సుమారు 120 టి ఎం సీ ల నీరు దొంగతనం జరిగిందని ఎస్ గారికి బొజ్జా ఫిర్యాదు చేశారు. ఈ నీరు దొంగ తనం జరగకుండా కాపాడటానికి సర్వోన్నత అధికారుల ఆధ్వర్యంలో సాగునీటి శాఖ పర్యవేక్షణ చేస్తున్నప్పటికీ, ఈ నీటి దొంగతనం జరిగిందని తెలిపారు. ఈ నీరు ఎవరు దొంగతనం చేసారు, ఎలా చేసారు అని తేల్చడంలో సాగునీటి శాఖ సర్వోన్నత అధికారులు అయోమయంలో పడినట్టున్నారని తెలిపారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ ఆ దొంగలను కనిపెట్టి, నీటి దొంగతనాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టి, జీవన హక్కైన త్రాగు నీరు రాయలసీమ ప్రజానీకం పొందేలాగా చేయాలని ఎస్ పి గారికి విజ్ఞప్తి చేసారు. అదేవిధంగానే భవిష్యత్తులో నీటి దొంగతనాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాడానికి జలవనరుల శాఖ సర్వోన్నత అధికారులకు తగిన సూచనలు చేయాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, వై.యన్.రెడ్డి, వెంకటేశ్వరనాయుడు, భాస్కర్ రెడ్డి, సుధాకర్ రావు పాల్గొన్నారు.



# కొత్త లుక్ సంతరించుకున్న ఆదిలాబాద్ పట్టణం..

ఆదిలాబాద్ అడవుల జిల్లా ఆదిలాబాద్ నయా లుక్ సంతరించుకుంటోంది. జిల్లా కేంద్రంలో అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుండటంతో రోడ్లు తళతళ మెరుస్తున్నాయి. సుందరీకరణలో భాగంగా చౌరస్తాలను అందంగా ముస్తాబు చేస్తుండటంతో ఆదిలాబాద్ పట్టణ కేంద్రం కొత్త కాంతులతో తలుక్కుమంటోంది. మొన్నటి వరకు వర్షం పడితే గుంతలమయమై నరక ప్రాయమైన ప్రయాణాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన రోడ్లు, ఇప్పుడు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణ జరగడంతో అందంగా కనిపిస్తున్నాయి. జగ్జీవన్ రావ్ చౌక్, వినాయక్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, కొమురంభీం చౌక్ ఇలా వరుసగా కూడళ్లు కొత్త శోభను సంతరించుకుంటూ పట్టణానికి మరింత కొత్త కళను మోసుకొస్తున్నాయి. అధికారులు నివాసం ఉండే కలెక్టర్ బంగ్లా , ఎస్పీ బంగ్లాలకు సమీపంలో ఐ లవ్ ఆదిలాబాద్ కూడలి ఏర్పాటుతో స్థానికులనే కాదు పర్యాటకులను ఆకట్టుకుంటోంది.

నయా లుక్ చౌరస్తాలు..

ఇప్పటికే మావల ఎక్స్రోడ్డు నుంచి చాందా (టి) బ్రిడ్జి వరకు ప్రధాన రహదారి విస్తరణ పనులు పూర్తికావడంతో సెంట్రల్ లైటింగ్, డివైడర్ ప్లాంటేషన్తో రహదారి వెంట ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తోంది. పట్టణంలో ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తికావడం.. నూతన హంగులతో ప్రధాన జంక్షన్లు రూపుదిద్దుకోవడంతో సాయంత్రం అయిదంటే చాలు తలుక్కున మెరుస్తున్న లైట్లతో సరికొత్తగా కనువిందు చేస్తున్నాయి.

శరవేగంగా సుందరీకరణ.. కోట్లతో ఆదిలాబాద్ పట్టణాభివృద్ధి

2 కోట్ల వ్యయంతో కలెక్టర్చౌక్, ఎన్టీఆర్ చౌక్, పంజాబ్ చౌక్, కొండా లక్ష్మణ్ బాపూజీ చౌక్లు.. కోటి రూపాయలతో వినాయక్చౌక్, క్లాక్టవర్, 40 లక్షల వ్యయంతో జగ్జీవన్రావ్ చౌరస్తా, 49 లక్షల వ్యయంతో అంబేద్కర్చౌక్, 20లక్షల వ్యయంతో నేతాజీచౌక్ లు రూపుదిద్దుకోగా.. 20లక్షల వ్యయంతో వివేకానంద చౌక్ కూడళ్ల సుందరీకరణ పనులు ప్రారంభమయ్యాయి. శరవేగంగా పనులు సాగడంతో ఆదిలాబాద్ బల్దియా రూపు రేఖలు మారిపోతున్నాయి. ఒకప్పుడు చూసిన ఆదిలాబాదేనా ఇది అనే అంతలా అడవుల జిల్లా కేంద్రం కనిపిస్తోంది.

## అందంగా ముస్తాబైన చౌరస్తాలు

అమరవీరుల గుర్తుగా..

ఆదిలాబాద్ లోని ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల స్మారక స్థూపాలు, మహావీరుల విగ్రహాలు, వాటర్ ఫౌంటెన్లను నిర్మాణానికి మున్సిపాలిటీ దాదాపు నాలుగుకోట్లు ఖర్చు చేసింది. బస్టాండ్ సమీపంలో తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన శ్రీకాంత చారి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా.. అంబేద్కర్ చౌక్ లో రాజ్యాంగ ప్రదాత విగ్రహాన్ని ఆవిష్కరించుకుంది. తాజాగా ఆదివాసీ గోండు ముద్దు బిడ్డ కొమురంభీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కలెక్టర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహిస్తోంది ప్రభుత్వం. అమర వీరులను స్మరించికుంటూ ఆదిలాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ ప్రేమేందర్, ఎమ్మెల్యే జోగు రామన్న చెపుతున్నారు. ప్రతిపక్షాలు సైతం కితాబిచ్చేలా ఆదిలాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తున్నారు. మరో నాలుగు కోట్ల సుందరీకరణ పనులు పెండిగ్ లో ఉన్నాయి.. అవి కూడా పూర్తయితే అడవుల జిల్లా ఆదిలాబాద్ కేంద్రం భాగ్యనగరానికి ఏ మాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు స్థానికజనం.

# ఖమ్మంలో మతతత్వ పార్టీలకు చోటు లేదు : మంత్రి పువ్వాడ

ఖమ్మం : కేంద్ర ప్రభుత్వ కొత్త చట్టం దేశానికి మంచిది కాదు. బీజేపీ ప్రభుత్వం ప్రజల్ని ఇబ్బందులు పెట్టేలా చేస్తుంది. సెక్యులర్ భావాన్ని బీఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు వదల్లేదని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మత్రి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి వదిలిన రుగ్మతలే ఈ దేశానికి ఇబ్బందిగా మారాయన్నారు.ఎన్ డీఏ చట్టాలను కాంగ్రెన్ ఎందుకు అడ్డుకోవట్లేదని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ ఉమ్మడి పౌరసత్వం పై నోరు ఎందుకు పెగలట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీకి బీటీమ్ కాంగ్రెస్ అని ప్రజలు గ్రహిస్తున్నారు. బీజేపీకి అనుకూలంగా బీఆర్ఎస్



కలిస్తే నేను రాజీనామా చేస్తా.ఖమ్మంలో మతతత్వ పార్టీలకు చోటు లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఆఫ్ టోపి పెట్టుకునే నాయకులు వస్తారు, ప్రజలకు టోపి పెట్టి వెళ్లిపోతారని పేర్కొన్నారు.కేసీఆర్ లాంటి మొనగాడు మాత్రమే తెలంగాణకు శ్రీ రామరక్ష. ఈ దేశాన్ని నాడు గుల్ల చేసింది కాంగ్రెస్, నేడు బీజేపీ చేస్తున్నదని మండిపడ్డారు. ముస్లింలు, క్రిస్టియన్ పట్ల చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును అడ్డుకోవాలన్నారు. జోడో యాత్ర గుజరాత్లో ఎందుకు చేయాలో చెప్పాలన్నారు. కరంట్ వస్తే మూడు గంటలు కరెంట్ ఇస్తా అని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో పెట్టు. రేవంత్ రెడ్డి అమెరికాలో మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నకిలీకి అడ్డాగా మారిన హైదరాబాద్..

## అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రపై దాడి..

## కుళ్లిన పదార్థాల గుర్తింపు

హైదరాబాద్ కల్తీ.. నాణ్యత అన్నది ప్యాకింగ్లోనే.. లోపలంతా నకిలీ. ఐస్క్రీమ్స్, చాక్లెట్స్, కేక్స్.. అల్లం. ఇలా నాణ్యత లేని ఆహార పదార్థాల తయారీ జనం ప్రాణాలతో చెలగాటమాడుతోంది. నాసి రకం ఆహార పదార్థాలు తయారుచేస్తున్న కేటుగాళ్లు మన ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. పోలీసుల తనిఖీల్లో వెలుగుచూస్తున్న నిజాలు మనల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. మార్గెట్లో దొరికేవి ఏవి నకిలీవో, ఏవి అసలివో తెలుసుకోలేక జనం హైరానా పడుతున్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండదు అనేది ఎంత వాస్తవమో మార్కెట్లో దొరికే అల్లం వెల్లుల్లి పేస్టులో కూడా అల్లం ఉండదనేది అంతే వాస్తవం అని తాజా దాడుల్లో తేటతెల్లమైంది. రుచి, వాసన కోసం రకరకాల కెమికల్స్ కలుపుతున్నారు తయారీదారులు. మార్కెట్లో కుళ్లిపోయిన అల్లం వెల్లుల్లిని తీసుకొచ్చి రకరకాల రసాయనాలు కలిపి రుచిగా మారుస్తున్నారు. ముఖ్యంగా గత కొంతకాలంగా నకిలీ వస్తువులకు హైదరాబాద్ అడ్డాగా మారింది. అలాంటి అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రంపై అత్తాపూర్ పోలీసులు దాడులు చేశారు.44 ఏళ్ల జావేద్ 2 సంవత్సరాలుగా అదే ఇంట్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నాడు. అల్లం బదులు ఎక్కువ కాలం నిలువ ఉండేందుకు ఎసిటిక్ యాసిడ్ మిక్స్ చేసి కోహినూర్ బ్రాండ్తో కల్తీ పేస్ట్ తయారు చేస్తున్నాడు జావేద్. విషయం తెలుసుకున్న పోలీసులు దాడులు నిర్వహించారు. టీవీ9 ప్రతినిధి అక్కడికి వెళ్లినప్పుడు మురుగువాసనతో కుళ్లిపోయిన వెల్లుల్లి బస్తాలు దర్శనమిచ్చాయి. వీటిని పేస్టా మార్చి అందులో అల్లంకి బదులు ఎసిటిక్ యాసిడ్ మిక్స్ చేసి మార్కెట్లోకి సప్లై చేస్తున్నాడు. ఈ తయారీ కేంద్రానికి ఎలాంటి అనుమతులు, ఫుడ్ సేఫ్టీ పర్మిషన్లు లేవని పోలీసులు చెబుతున్నారు. ఇలాంటివి రుచి, వాసనకు మంచిగా అనిపించినా కడుపులోకి వెళ్తే మాత్రం విషంతో సమానం అంటున్నారు వైద్యులు. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అని హెచ్చరిస్తున్నారు.

# రైతు వ్యతిరేక విధానాలే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం



హైదరాబాద్ : తెలంగాణ రైతులకి 24 గంటల ఉచిత కరెంటు దండగని రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ఎఫ్డీసీ చైర్మన్, ఎన్నారై బీఆర్ఎస్ వస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం తీవ్రంగా ఖండించారు. రైతును రాజు చెయ్యాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ కూడా లేనివిధంగా రైతు సంక్షేమ పథకాల్ని ప్రవేశ పెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తుంటే, మరోపక్క రైతుల పట్ల ఇంత ద్వేషంతో రేవంత్ రెడ్డి మాట్లాడడం అత్యంత హేయమైన చర్యని అ మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ విధానమే రైతు వ్యతిరేకమని మరొక్కసారి రుజువైందని, మరి ఇలాంటి నాయకులు ఊర్లోకొస్తే నిలదీసి గట్టిగా బుద్ది చెప్పాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ నాయత్వంలోని తెలంగాణ ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసి రైతుల కోసం ఉచిత కరెంట్ , రైతు బంధు, రైతు బీమా, ఏదైనా విపత్తు వస్తే ఆర్థిక సహాయం ఇలా రైతుల కోసం అహర్నిశలు పని చేస్తుందని గుర్తు చేశారు.కేసీఆర్ పాలనలో రైతులకు అందుతున్న అన్ని పథకాల్నిమనమంతా గుర్తు చేసుకోవాలన్నారు. రైతులంతా విజ్ఞతతో అలోచించి ఇలాంటి నాయకుడిని, ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని రైతులని కోరారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రైతులపై రేవంత్ రెడ్డికి కండ్ల మంట: మంత్రి ఇంద్రకరణ్



హైదరాబాద్: వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ సరఫరాపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రైతుల ఆర్థిక పురోభివృద్ధి నచ్చని రేవంత్ రెడ్డికి ఎంత కండ్ల మంట ఉందో అర్థమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు కొండంత అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకుంటుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టగొట్టేందుకు చూస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్, టీడీపీ పాలనలో కరెంటు లేక రైతులు అరిగోసపడ్డారని, స్వరాష్ట్రంలో పుష్కలంగా సాగునీరు, నాణ్యమైన నిరంతర కరెంట్ సరఫరాతో ఆర్థికంగా ఎదుగుతున్న రైతులను మళ్లీ చీకట్లోకి నెట్టేసే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని హెచ్చరించారు.మొదటి నుంచి కాంగ్రెస్కు రైతులంటే చిన్నచూపని, మొన్న ధరణి వద్దన్నారని, ఇప్పుడు వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే.. కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని అర్థమవుతుందని వ్యాఖ్యనించారు. ఇప్పుడు ధరణి వద్దని, వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలన్న రేవంత్ రెడ్డి.. రేపు రైతుబంధు, రైతు బీమా కూడా వద్దంటారని ధ్వజమెత్తారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పి బంగాళఖాతంలో కలపాలని తెలంగాణ రైతాంగానికి పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా ఇవాళ, రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగం, ప్రజలకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.

# ప్రధాని మోదీ, సీఎం యోగిని చంపేస్తాం.. బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్



లక్నో : ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ను చంపేస్తామని బెదిరింపులకు పాల్పడిన ఓ 42 ఏండ్ల వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.ఆదివారం రాత్రి ఉత్తరప్రదేశ్ హెల్ప్ లైన్ నంబర్ 112కు ఫోన్ చేసి, మోదీ, యోగిని చంపేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆ బెదిరింపు కాల్పై విచారణ చేపట్టారు. ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని గోరఖ్పూర్ వాసిగా గుర్తించి, అరెస్టు చేశారు. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా, బెదిరింపులకు పాల్పడిన సమయంలో మద్యం సేవించి ఉన్నట్లు తేలిందన్నారు పోలీసులు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బండరాళ్లు పడి వాహనాలు ధ్వంసం.. నలుగురు మృతి.. పలువురికి గాయాలు



ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఉత్తరకాశీలో భారీ వర్షం కారణంగా కొండలపై నుంచి బండరాళ్లు రోడ్డుపై పడటంతో మూడు వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి.సుమారు 30 మంది యాత్రికులు సోమవారం సాయంత్రం సమయంలో ఉత్తరాఖండ్ లోని గంగోత్రి వద్ద యాత్ర ముగించుకుని మూడు వాహనాల్లో మధ్యప్రదేశ్ కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వాహనాలు కొండ పక్కనే ఉన్న రోడ్డుపై వెళుతుండగా బండరాళ్లు దొర్లుకుంటూ వచ్చి వాహనాలపై పడ్డాయి. ఈ ఘటనలో మహిళ సహా మొత్తం నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతులంతా మధ్యప్రదేశ్లోని ఇండోర్కు చెందినవారని తెలిసింది.కాగా, రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఉత్తర భారతదేశాన్ని వరుణుడు వణికిస్తున్నాడు. ఢిల్లీసహా హర్యానా, హిమాచల్ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్లో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా ఉత్తరాఖండ్ లోని కొండ ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడుతున్నాయి. కొన్ని చోట్ల వంతెనలు కొట్టుకుపోయాయి. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్ లోని అన్ని పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మరోవైపు హిమాచల్ ప్రదేశ్ భారీ వర్షాలకు అతలాకుతలమైంది. ఆ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కుండపోతగా వర్షం పడుతోంది. వర్షం సంబంధిత సంఘటనల్లో ఆ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు రూ.3,000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# 7500 పోస్టులకు ఎస్ఎస్సీ సీజీఎల్ పరీక్ష.. అడ్మిట్ కార్డులు విడుదల

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో పోస్టుల భర్తీకి నిర్వహించే స్టాఫ్ సెలక్షన్ కమిషన్(రూఅ) కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ లెవల్(సీజీఎల్) పరీక్ష-2023 అడ్మిట్కార్డులు విడుదలయ్యాయి.జులై 14 నుంచి 27వరకు కంప్యూటర్ ఆధారిత టైర్-1 పరీక్షలు జరగనుండటంతో అధికారులు అధికారిక వెబ్సైట్లో హాల్టికెట్లను అందుబాటులో ఉంచారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల్లోని గ్రూప్-బి, గ్రూప్-సి విభాగాల్లో 7,500 పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఏప్రిల్ 3 నుంచి మే 3వరకు దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే.ఎంటీఎస్ పరీక్ష దరఖాస్తు గడువు పొడిగించం... త్వరగా అప్లై చేసుకోండి!టైర్-1, టైర్-2 ఎగ్జామినేషన్, డేటా ఎంట్రీ స్పీడ్ టెస్ట్, ఫిజికల్/ మెడికల్ టెస్టులు, ధ్రువపత్రాల పరిశీలన తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆయా పోస్టులను బట్టి వేతనం నెలకు రూ.25,500 నుంచి రూ.1,51,100 ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి చీరాల, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతి, విజయనగరం, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ కేంద్రాల్లో పరీక్ష జరుగనుంది. గ్రూప్-బి, గ్రూప్-సి విభాగాల్లో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్, ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, జూనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్, ఆడిటర్, అకౌంటెంట్, పోస్టల్ అసిస్టెంట్ తదితర పోస్టులు ఉన్న విషయం తెలిసిందే.



# మీ ఇంటికి వస్తా.. మీ గడప తొక్కుతా..

## భోజనం చేసి వెళతా.. గడపగడపకు రాజేందర్..

## సరికొత్త ప్లాన్తో దూకుడు

హైదరాబాద్ తెలంగాణ బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఈటల రాజేందర్లో ఇంతకుముందు లేని జోష్ కనిపిస్తోంది. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే గతంలో బండి సంజయ్ చేసిన తప్పులను చేయకూడదని ఆయన భావిస్తున్నారట. దానికోసం తనదైన శైలిలో రాజకీయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఈటల రాజేందర్ చేస్తున్న రాజకీయంపై ఇప్పుడు బిజెపిలో జోరుగా చర్చ జరుగుతోంది. పార్టీలో ఇంటర్నల్ ఇష్యూస్పై ఈటల ఎక్కువగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. టీ బీజేపీ నేతలంతా సమన్వయంతో పని చేసేలా చూడడం ఇప్పుడు ఈటల ముందున్న పెద్ద సవాల్ అంటున్నారు. దానికి తనదైన శైలిలో ఎదుర్కొనేందుకు ఈటల సిద్ధమై ముందుకు సాగుతున్నారట. కొంతమంది బండి సంజయ్ సన్నిహితులతో ఈటల రాజేందర్ విడివిడిగా భేటీ అవుతున్నారని సమాచారం.ఈ పదవి రాకముందే జితేందర్ రెడ్డితో వివాదాలకు ఫుల్ స్టాప్ చెప్పి ఆయన ఫామ్ హౌస్ కు భోజనానికి వెళ్లారు ఈటల. ఆ తర్వాత గరికపాటి మోహన్ రావు, వికారాబాద్ చంద్రశేఖర్ ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడి వచ్చారు? కలిసి పని చేద్దాం అంటూ వారిని ఈటల కోరారు.

# జీ-20 సమావేశం 'సీక్రెట్ ఫైళ్లు' పాకిస్థాన్కు.. విదేశాంగ శాఖ ఉద్యోగి నిర్వాకం

గాజియాబాద్: విదేశాంగ శాఖ లో పనిచేస్తున్న ఓ ఉద్యోగి గూఢచర్యాని కి పాల్పడ్డాడు. భారత్లో జరుగుతున్న జీ-20 సమావేశానికి సంబంధించిన అత్యంత రహస్య పత్రాలను పాకిస్థాన్కు చేరవేశాడు.అతడి నిర్వాకంపై నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో ఉత్తరప్రదేశ్ లోని గాజియాబాద్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నవీన్ పాల్ అనే వ్యక్తి కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ లో పనిచేస్తున్నాడు. కొంతకాలం క్రితం అతడికి సామాజిక మాధ్యమాల్లో ఓ మహిళ పరిచయమైంది. ఆ తర్వాత వీరిద్దరూ వాట్సాప్లో చాటింగ్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే నవీన్ పాల్.. ఆ యువతికి దేశ భద్రతకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లను పంపించాడు. విదేశాంగ శాఖతో పాటు జీ-20 సమావేశానిక సంబంధించిన అత్యంత రహస్య పత్రాలను నిందితుడు ఆ మహిళకు చేరవేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ఫైళ్లను నవీన్ తన ఫోన్లో 'సీక్రెట్' అని సేవ్ చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.నవీన్ కార్యకలాపాలపై నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో గాజియాబాద్ పోలీసులు మంగళవారం అతడిని అరెస్టు చేశారు

## అనకాపల్లిలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

అనకావల్లి అనకావల్లి పెరుగుబజార్, స్టేషన్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభ మయ్యాయి. 50 అడుగుల రోడ్డు విస్తరణ పను లకు జీవీఎంసీ అధికారులు శ్రీకారం చుట్టారు. రోడ్డు విస్త రణ జరిగితే పట్టణ రూపురేఖలు మారనున్నా యి. వాణిజ్య కేంద్రం గా పేరుగా ంచిన అనకాపల్లిలో ఈ రోడ్డు విస్తరణ జరిగితే రైల్వేస్టే షన్ వరకు ట్రాఫిక్ సమస్య తీరనుంది. అనకాపల్లి చిన్ననాల్ రోడ్లు జంక్షన్ నుండి రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ చెయ్యాలని ఎప్పటి నుంచో ప్రతిపా దనలు ఉన్నాయి.ఎట్టకేలకు కార్య రూపం దాల్చ డంతో రహదారు లకు మోక్షం కలుగ నుంది.

## పవన్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా వాలంటీర్ల నిరసన

గాజువాక ఏలూరులో జరిగిన సభలో పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థపై కామెంట్ చేసినందుకు పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని గాజువాక మున్సిపల్ పరిధిలో గల వాలంటీర్లు నిరసన వ్యక్తం చేస్తూ మున్సిపల్ ఆఫీస్ నుంచి పాత కూడలి దాకా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో మహిళా వాలంటరీలు పాల్గొని పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు....

## ప్రజల కోసమే జగనన్న ప్రభుత్వం..

### ఎమ్మెల్యే డాక్టరు సుధాకర్

కోడుమూరు కోడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ కోడుమూరు మండలంలోని పులకుర్తి గ్రామంలో "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు.× ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి కోడుమూరు గ్రామానికి చేరుకున్న కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ కు స్థానిక గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే స్థానిక గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్స్ తో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగనన్న వారికి వివిధ పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి చేకూర్చింది.. ఎంత లబ్ధి పొందింది వారికి వివరంగా వివరించారు. ఇంకా వారికి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకొని దానికి సంబంధించిన అధికారితో సమన్వయం చేసుకొని ఆ సమస్యకు పరిష్కారం మార్గాన్ని చూపుతూ ముందుకు సాగారు

## శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం..

తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని టిటిడి శాస్త్రోక్తంగా నిర్వహించింది. ఈ నెల 17న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం సందర్భంగా ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించింది. టిటిడి ఇఓ ధర్మారెడ్డి తోపాటు జీయ్యర్లు, పాలక మండలి సభ్యులు టిటిడి అధికారులు, అర్చకులు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంలో పాల్గొన్నారు.శ్రీవారి ఆలయ గర్భగుడిని శుద్ధి చేసి సుగంధ పరిమళాలతో తయారుచేసిన లేపనంతో ఆలయ గోడలను శుభ్రం చేసి శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ప్రతి ఏటా ఆణివార ఆస్థానం కు ముందు వచ్చే మంగళవారం రోజు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం పేరుతో ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ గా వస్తోంది.

# రాధా... మళ్లీ పార్టీ మారతారా...

విజయవాడ, జూలై 11, వంగవీటి రాధాకృష్ణ పార్టీ మారబోతున్నారా? టీడీపీని వీడతారా?. వంగవీటి రంగా అభిమానులు అంతా ఏకం కావాలని పిలుపునివ్వడం వెనుక ఉద్దేశం ఏంటి?. వంగవీటి రంగా జయంతి వేడుకల్లో టీడీపీ నాయకులు కనిపించకపోవడం వెనుక మర్మమేంటి?. ఇవి బెజవాడ ప్రజల మదిని తొలిచివేస్తున్న ప్రశ్నలు. వంగవీటి మోహన రంగా రాజకీయ వారసుడిగా వంగవీటి రాధాకృష్ణ రాజకీయాల్లోకి ఆరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. వచ్చీ రాగానే ఎమ్మెల్యేగా గెలుపొందిన వంగవీటి రాధా ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ యూత్‌లో వంగవీటి రాధాకు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు.అయితే వంగవీటి రాధా రాబోయే రోజుల్లో పార్టీ మారతారనే ప్రచారం జరుగుతుంది. వంగవీటి రంగా హత్య టీడీపీ హయాంలోనే జరిగింది. చంద్రబాబే వంగవీటి రంగాను హత్య చేయించారని ఇప్పటికీ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేస్తోంది. ఇలాంటి తరుణంలో టీడీపీలో ఉండటం వల్ల వంగవీటి రాధాకు కాస్త మైనస్‌గా మారింది. ఈ పరిణామాల నేపథ్యంలో టీడీపీ వీడే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాదు 2024 ఎన్నికల్లో టికెట్ కేటాయింపుపైనా ఎలాంటి హామీ ఇవ్వకపోవడంతో వంగవీటి రాధా పార్టీ మారేందుకు డిసైడ్ అయ్యారనే ప్రచారం జరుగుతుంది. అయితే వంగవీటి రాధాను వైసీపీలోకి తీసుకురావాలని అటు మాజీమంత్రి కొడాలి నాని ఇటు జనసేనలోకి తీసుకురావాలని పోతిన వెంకట మహేశ్ ప్రయత్నాలు చేస్తున్నారు. మరి రాధా ఏ పార్టీలో చేరతారు?. ఎక్కడ నుంచి పోటీ చేస్తారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.2024 ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు గెలుపుపై వ్యూహరచన చేస్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో గెలుపొందాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా కాపు సామాజిక వర్గం ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా కాపుల ఆరాధ్యదైవంగా భావించే వంగవీటి



మోహనరంగా జపం చేస్తున్నారు. వంగవీటి మోహనరంగాను జపిస్తూకాపు సామాజిక వర్గం ఓట్లను కొల్లగొట్టాలని ఏ పార్టీకి ఆ పార్టీ పావులు కదుపుతున్నాయి. ఇలాంటి తరుణంలో వంగవీటి రాధా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రంగా అభిమానులంతా ఏకం కావాలని, సామాజిక, రాజకీయ రంగాల్లో ఐక్యమత్యంగా ఉండాలని పిలుపునివ్వడంతో ఆయన పార్టీ మారతారంటూ సంకేతాలు కనిపిస్తున్నాయి. ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో పవన్ కల్యాణ్‌కు పట్టం కట్టాలనే కాపు సామాజిక వర్గంలోని కీలక నేతలు పట్టుదలతో ఉన్నారు.వైసీపీలోని కాపు సామాజిక వర్గం మినహా మిగిలిన వారంతా పవన్ కల్యాణ్‌కు ఈసారి అవకాశం ఇవ్వాలని జనసేన అభ్యర్థులను గెలిపించుకునేందుకు సర్వశక్తులా ఒడ్డాలని నిర్ణయించుకుంటున్నారు. ఇందులో భాగంగా పవన్ కల్యాణ్ కులాల ఐక్యతారాగం పాడుతున్నారు. పవన్ కల్యాణ్‌కు ఊతమిచ్చేలా వంగవీటి రాధా జనసేనలో చేరతారనే ప్రచారం జరుగుతుంది. కాపు సామాజిక వర్గానికి చెందిన వంగవీటి రాధా మెగా ఫ్యామిలీ పట్ల విధేయతగా ఉంటారు. మెగాస్టార్ చిరంజీవి పార్టీ పెట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేసి ఆ పార్టీలో చేరారు. అయితే ఇప్పుడు జనసేన పార్టీలో చేరతారనే ప్రచారం జరుగుతుంది. 2019 ఎన్నికల అనంతరం పలు సందర్భాల్లో వంగవీటి రాధాతో జనసేన ముఖ్యనేతలు భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలను పరిశీలిస్తే వంగవీటి రాధా జనసేనలో చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి.భవిష్యత్తులో వంగవీటి మోహన రంగా అభిమానులంతా ఏకం కావాలని వంగవీటి రాధా పిలుపునిచ్చారు. కుల మతాలకు అతీతంగా రంగా అభిమానులు ఏకం కావాలని, సామాజిక, రాజకీయ రంగాల్లో ఐకమత్యంగా ఉండాల్సిన అవసరం ఉందని రాధా పిలుపునిచ్చారు. రంగా పేరు చెప్పుకొని కొందరు నాయకులు రాజకీయాల్లో ఉన్నత స్థానానికి ఎదిగారని, ఇప్పుడు వారు పట్టించుకోవట్లేదని చెప్పారు. రంగా పేరు చెప్పుకొంటోన్న పాలకులు ఆయన పేరును ఈ జిల్లాకు ఎందుకు పెట్టలేదంటూ వంగవీటి రాధా పెదవి విరిచారు.వంగవీటి రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు. అయితే 2008లో మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లాది విష్ణు చేతిలో ఓటమి పాలయ్యారు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్ విలీనం అవ్వడంతో కొన్నాళ్లు సైలెంట్ అయ్యారు. అయితే 2014 ఎన్నికల ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్ రావు చేతిలో ఓడిపోయారు. అనంతరం 2015లో వైసీపీ విజయవాడ నగర అధ్యక్షుడిగా పని చేశారు. అనంతరం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా పని చేశారు. అయితే 2019 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం టికెట్ దక్కకపోవడంతో వైసీపీకి దూరమయ్యారు. అనంతరం 2019లో వైసీపీని వీడి టీడీపీలో చేరారు.

## రొయ్యి రైతు బేజార్

రాజమండ్రి, జూలై 11, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆక్వా రైతులకు వేసవి సాగు నిరాశను మిగుల్చుతోంది. ప్రతికూల వాతావరణంలో, విద్యుత్ కోతలను అధిగమించి రైతులు ఈ ఏడాది రొయ్యల సాగు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో రొయ్యలకు మంచి ధర లభించింది. 30 కౌంట్‌కు రూ.610 చొప్పున అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో వేసవి సాగు కూడా లాభాల పంట పండిస్తుందని ఆశతో మార్చిలో రైతులు ఉత్సాహంగా సాగు ప్రారంభించారు. పంట చేతికొచ్చే సమయంలో ధర పతనం అవ్వడంతో లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం 100 కౌంట్ ధర 190 ఉంది. 50 కౌంట్ ధర రూ.260కు మించడం లేదు. 80 కౌంట్ ధర రూ.230 మాత్రమే ఉంది. అత్యధిక మంది రైతుల వద్ద 100 కౌంట్ ఉన్నాయి. కనీసంగా రూ.230 ధర ఉంటేనే గిట్టుబాటు అవుతుందని వారు అంటున్నారుఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల కుటుంబాలు ఆక్వా రంగంపై ఆధారపడి జీవిస్తున్నాయి. జిల్లాలో 11 రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. 13 మంది ప్రధాన కొనుగోలుదారులు ఉన్నారు. జిల్లా నుంచి ఏటా సుమారు 1.20 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 1.35 లక్షల మెట్రిక్ టన్నుల రొయ్యలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. కోవిడ్ మొదటి దశ, రెండో దశలో విదేశాలకు ఎగుమతులు పూర్తిగా స్తంభించాయి. తప్పనిసరి పరిస్థితుల్లో దేశీయ మార్కెట్లో తక్కువ ధరకు విక్రయించక తప్పలేదు. ఆ తర్వాత సానుకూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ నవంబరులో అధిక వర్షాలు, డిసెంబర్, జనవరిలో విపరీతమైన చలి కారణంగా వైరస్‌లు విజృంభించాయి. వేల ఎకరాల్లో రొయ్యల పంట తుడిచిపెట్టుకుపోయింది. ప్రతికూల పరిస్థితులలో పంటను కాపాడుకున్న రైతులకు ఈ ఏడాది ఫిబ్రవరిలో మంచి ధర లభించింది. అదే ఆశతో రైతులు అధిక పెట్టుబడులు పెట్టి వేసవి సాగు చేశారు. ధరలు లేక ప్రస్తుతం నష్టాలు చవిచూస్తున్నారు. .ప్రభుత్వం విద్యుత్ రాయితీలోనూ జోన్‌ల పేరుతో ఈ ఏడాది కోత విధించింది. మరోవైపు ఎరువుల మేత ధరలు విపరీతంగా పెరిగాయి. 100 కౌంట్‌కు కనీసం రూ.210 చెల్లించాలని ప్రభుత్వ నిబంధనలు విధించింది. ఆచరణలో అధికారుల పర్యవేక్షణ కొరవవండడంతో రైతులకు ఈ ధర కూడా దక్కట్లేదు. పెద్ద రైతుల వద్ద రూ.10 వ్యత్యాసంలో కొనుగోలు జరుగుతున్నా, చిన్న రైతులను దళారులు నిలువునా దోపిడీ చేస్తున్నారు. రూ.20 నుంచి రూ.30 వరకూ కోత విధిస్తున్నారు. పంటను నిల్వ చేసుకునే అవకాశాలు లేక దళారులు అడిగిన ధరకు అమ్ముకోవాల్సి వస్తోంది.ఈ ఏడాది వేసవి సాగు పూర్తిగా నిరాశ పరిచింది. ప్రభుత్వం రోజుకు 8 గంటలు విద్యుత్ కోత విధించింది. 5 ఎకరాలు కౌలుకు తీసుకుని రొయ్యల సాగు చేస్తున్నాను. విద్యుత్ కోసం ఎకరాకు రూ.3,500 చొప్పున 8 ఎకరాలకు రోజుకు రూ.28 వేలు అదనపు ఖర్చు పెరిగింది. రొయ్యల మేత ధరలూ పెరగడంతో ఎకరా సాగుపై లక్ష రూపాయలు అదనపు భారం పడింది. ప్రస్తుతం 100 కౌంట్‌కు రూ.190కి మించి ధరల లభించడం లేదు. చిన్న రైతులు కోలుకునే పరిస్థితులు లేవు.

## శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం..

తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని టిటిడి శాస్త్రోక్తంగా నిర్వహించింది. ఈ నెల 17న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం సందర్భంగా ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించింది. టిటిడి ఇఓ ధర్మారెడ్డి తోపాటు జీయ్యర్లు, పాలక మండలి సభ్యులు టిటిడి అధికారులు, అర్చకులు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంలో పాల్గొన్నారు. శ్రీవారి ఆలయ గర్భగుడిని శుద్ధి చేసి సుగంధ పరిమళాలతో తయారుచేసిన లేపనంతో ఆలయ గోడలను శుభ్రం చేసి శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ప్రతి ఏటా ఆణివార ఆస్థానం కు ముందు వచ్చే మంగళవారం రోజు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం పేరుతో ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ గా వస్తోంది. కొత్త వస్త్రంతో స్వామివారిని పూర్తిగా కప్పి వేసి గర్భగుడిని, పూజా సామాగ్రిని సుగంధ ద్రవ్యాల లేపనంతో శుద్ధి చేశారు. నిన్న రాత్రే తయారు చేసుకున్న పవిత్ర పరిమళ మిశ్రమంతో అభిషేకించడం వల్ల ఆలయ గోడలకు క్రిమి కీటకాలు వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని, వేల సంవత్సరాల ఆచారమని టీటీడీ భావిస్తోంది.ఇందులో భాగంగానే ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది.

## బీచ్ లో ఎంట్రీకి రూ.20

విశాఖపట్టణం, జూలై 11,విశాఖ రుషికొండ బీచ్ లో ఎంట్రీ ఫీజు రూ.20 చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంపై ఎమ్మెల్యే గంటా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విశాఖ పర్యటక ప్రదేశాల్లో రుషికొండ బీచ్ ఒకటి. ఈ బీచ్ కు పర్యటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇన్నాళ్లు రుషికొండ బీచ్ సందర్శనకు ఎలాంటి రుసుము లేదు. ఇకపై అలా కుదరదు. బీచ్ లో అడుగుపెట్టాలంటే టికెట్ తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. ఒక వ్యక్తికి టికెట్ ధరను రూ.20 నిర్ణయించారు. విశాఖలో ఇప్పటి వరకూ ఏ బీచ్ లో టికెట్లు అమల్లో లేవు కానీ కొత్తగా రుషికొండ బీచ్ లో టికెట్లు అమల్లోకి తీసుకువచ్చారు. తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రుషికొండ బీచ్ లో పర్యాటకులకు టికెట్టు పెట్టాలని నిర్ణయించింది. రుషికొండ బీచ్ ను కేంద్ర ప్రభుత్వం బ్లూ ఫ్లాగ్ బీచ్‌గా గుర్తించింది. దీంతో అక్కడ కొన్ని నిబంధనలు అమలు చేయాల్సి ఉంది. పరిశుభ్రమైన తాగు నీరు, టాయిలెట్లు, స్నానాల గదులు, పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాట్లు చేశారు. బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు క్లీనర్లు, సెక్యూరిటీ, లైఫ్ గార్డులు మొత్తం 39 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వారి జీతాభత్యాలు, ఇతర పనులకు నెలకు రూ.6 లక్షల ఖర్చు అవుతోందని నిర్వాహకులు అంటున్నారు.అయితే రుషికొండ బీచ్ నిర్వాహణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలేదు. దీంతో పార్కింగ్ ఫీజు, టాయిలెట్, స్నానాల గదుల వద్ద ఫీజులు వసూలు చేస్తున్నారు నిర్వాహకులు. ఈ ఫీజులు సరిపోవకపోవడంతో ఇతర రాష్ట్రాల్లో బ్లూఫ్లాగ్ బీచ్‌ల తరహాలో ఎంట్రీ ఫీజు పెట్టాలని నిర్ణయించారు. రుషికొండ బీచ్‌కు వచ్చే పర్యాటకులు నుంచి రూ.20 టికెట్ రుసుము వసూలు చేస్తామని ప్రకటించారు. ఈ టికెట్ కొనుగోలు చేసినవారు తాగునీరు, టాయిలెట్లు, స్విమ్మింగ్ జోన్, ఆటస్థలం వినియోగించుకోవచ్చని నిర్వాహకులు సూచించారు. పదేళ్ల లోపు పిల్లలకు ఎటువంటి రుసుము లేదు. పార్కింగ్ ఫీజు ఎప్పటిలాగానే వసూలు చేస్తారని తెలుస్తోంది.రుషికొండ బీచ్ లో ఎంట్రీ ఫీజు పెట్టడంపై టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించారు. వైజాగ్ లో తాకట్టు పెట్టాలకున్నవన్నీ పెట్టేశారు, అమ్మాలనుకున్నవన్నీ అమ్మేశారూ, కూల్చాలనుకున్నవన్నీ కూల్చేశారు, ఇప్పుడేమో బీచ్ ల వద్ద పార్కింగ్ ఫీజులు, ఎంట్రీ ఫీజులు పెడుతున్నారని విమర్శించారు. వైజాగ్ అంటే అందమైన బీచ్‌లు గుర్తుకొస్తాయని, సముద్రతీరంలో కాసేపు సేదదీరితే ఒత్తిడి తగ్గుతోందని విశాఖ వాసులు సాయంత్రం అలా బీచ్‌కు వెళ్తుంటారన్నారు. అయితే ఇకపై 'బ్లూ ఫాగ్' గా గుర్తింపు ఉన్న రుషి కొండ బీచ్‌కు వెళ్లాలంటే రూ.20 ఎంట్రీ ఫీజు పెట్టడంతో ప్రకృతి ప్రేమికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీచ్ ల వద్ద పార్కింగ్ రుసుము పేరుతో ద్విచక్ర వాహనాలకు రూ. 10, కార్లకు రూ.30, బస్సులకు రూ.50 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడేమో బీచ్ లోకి వెళ్లాలంటే ఎంట్రీ ఫీజు పెట్టారని మండిపడ్డారు. విశాఖ తీరం అందాలు ఆస్వాదించడానికి ప్రభుత్వమే అధునాతన హంగులతో బీచ్ లను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకట్టుకోవాల్సింది పోయి ఎంట్రీ ఫీజులు పెట్టి పర్యాటకుల నడ్డి విరుస్తున్నారన్నారు. ప్రభుత్వం ఈ ఎంట్రీ టిక్కెట్లపై వెంటనే పునారాలోచన చెయ్యాలని కోరారు. రుషికొండ బీచ్ కు ఎదురుగా ఉన్న కొండపై రాష్ట్ర ప్రభుత్వం భారీ భవనాలు నిరిస్తోందని, అందుకే అక్కడకు సందర్శకుల్ని వీలైనంత వరకూ తగ్గించే ఉద్దేశంతోనే ఇలా టికెట్ పేరుతో అదనపు భారాలు మోపుతున్నారని కొందరు విమర్శిస్తున్నారు. సందర్శకులపై కూడా మరిన్ని ఆంక్షలు విధిస్తారని ప్రచారం జరుగుతోంది.

## నేడు ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం




### -పేపర్ బ్యాగ్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని కొంత మేరకు నియంత్రించవచ్చు

భూమిలో త్వరగా కరిగిపోయే పేపర్ బ్యాగ్‌ల పేరు మీద ఓ దినోత్సవాన్ని జరిపే పరిస్థితులు ఈ రోజుల్లో వచ్చాయి ఇందుకు కారణం కాలుష్యం. ప్రతి సంవత్సరం జులై 12న ప్రపంచ దేశాలన్నీ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని జరుపుతున్నాయి. తెల్లారితే చాలు... మనం ఏ షాపుకి వెళ్లినా... ప్లాస్టిక్ లేదా పాలిథిన్ కవర్లలోనే ఐటెమ్స్ ఇస్తుంటారు. వాడి పారేశాక... అవి భూమిలో కరగవు. కొన్ని వేలు, లక్షల సంవత్సరాలు కరగకుండా అలాగే ఉంటాయి. ఫలితంగా సముద్రాలు, నదులు, డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయి. చివరకు సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ కవర్లే ఎక్కువగా కనిపించే రోజులు వచ్చేలా ఉన్నాయి. ఈ పాలిథిన్ కవర్ల బదులు మనమే పేపర్ బ్యాగులు వాడితే బాగుంటుందనే ప్రచారం మొదలైంది. వీటి వల్ల పర్యావరణానికి కాలుష్యం పెద్దగా ఉండదు. పైగా... ఇవి భూమిలో త్వరగా కరిగిపోతాయి. పేపర్ బ్యాగ్ అంటే: పునరుత్పాదక పదార్థాలతో తయారయ్యేవే పేపర్ బ్యాగులు. వీటిని రీసైక్లింగ్ చెయ్యవచ్చు. అలాగే ఇవి భూమిలో కరిగిపోగలవు. ఇవి ఎంత మందంగా ఉన్నా కరిగిపోగలవు. అన్ని సందర్భాల్లో వీటిని వాడొచ్చు. చాలా మంది వీటిని రోజూ వాడుతారు. వీటిని ఎంతగా వాడటం అలవాటు చేసుకుంటే అంతలా పాలిథిన్ కవర్ల వాడకం తగ్గి భూమికి మేలు జరుగుతుంది. పేపర్ బ్యాగ్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని కొంత మేరకు అయిన నియంత్రించవచ్చు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, పేపర్ బ్యాగ్‌లను వాడి పర్యావరణ కాలుష్యానికి గురి కాకుండా మన భూమిని పరిరక్షించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. ఈ పేపర్ బ్యాగ్‌లు పునరుత్పాదక ముడి పదార్థాల నుండి తయారవుతాయి. పునర్వినియోగపరచదగినవి, జీవఅధోకరణం చెందుతాయి. ఈ పేపర్ బ్యాగ్‌లను దాదాపు అన్ని సందర్భాలలోనూ ప్రజలు వినియోగిస్తున్నారు. పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడంలో సహాయపడతాయి అనటంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచీకరణ కారణంగా వాతావరణ మార్పులు దీనికి తోడు సహజవనరుల కొరత ఏర్పడటం వంటి కారణాల రీత్యా ప్రజలు తమ జీవనశైలిలో ఈ పేపర్ బ్యాగుల వినియోగానికి సులభంగా అలవాటు పడుతున్నారు. కాగితపు సంచులు జీవధోకరణం చెందగలవు కాబట్టి భవిష్యత్తు తరాల కోసం మన నివశిస్తున్న భూమిని పరిరక్షించడంలోనూ ఈ కాగితపు సంచులు ముఖ్యమైన భూమిక పోషిస్తాయనడంలో ఎలాంటి సదేహం లేదు. పేపర్ బ్యాగ్ డే దినోత్సవాన్ని అనేక దేశాల్లో వివధ తేదిల్లో ఘనంగా జరుపుకుంటారు. చరిత్ర : మొదటి పేపర్ బ్యాగ్ యంత్రాన్ని 1852లో ఫ్రాన్సిస్ వోల్లే అనే అమెరికన్ శాస్త్రవేత్త కనుగొన్నాడు. ఆ తర్వాత 1871లో మార్గరెట్ ఈ నైట్ అనే శాస్త్రవేత్త వెడల్పు మందం గల పేపర్ బ్యాగ్‌లను ఉత్పత్తి చేయగల మరొక సరికొత్త యంత్రాన్ని రూపొందించాడు. దీన్ని కిరాణ సరుకులకు వినయోగించే సంచిగా కూడా పిలుస్తారు. 1883లో చార్లెస్ స్టిల్వెల్ మరొక యంత్రాన్ని కనుగొన్నాడు. ఇది సంచి అడుగు భాగం చతురస్రాకారంలో వెడల్పుడా ఉండి, సులభంగా మడతపెట్టుకునేలే రూపొందించాడు. 1912లో వాల్టర్ డ్యూడెనర్ కాగితపు సంచులకు మోసుకుని తీసుకువెళ్లేలా తాడును వినియోగించాడు. అనేక మంది ఆవిష్కర్తలు సరికొత్త మెరుగులతో పేపర్ బ్యాగ్‌లను తయారు చేశారు. ఉపయోగాలు: పేపర్ బ్యాగులు పునరుత్పాదక వనరులతో తయారవుతాయి, సులభంగా పునర్వినియోగపరచదగినవి. పేపర్ బ్యాగులు జీవ అధోకరణం చెందుతాయి.పేపర్ బ్యాగులను మళ్లీ మళ్లీ తిరిగి ఉపయోగించవచ్చు.

# ఆశ్చర్యం కాదు..ఇది నిజం మునగాకు ఆరోగ్యానికే కాదు మీ జుట్టు పెరుగుదలకు కూడా..ఎలా ఉపయోగించాలో తెలుసా?



దేశంలోని ఉష్ణమండల మరియు ఉప-ఉష్ణమండల ప్రాంతాలలో కనిపిస్తుంది. మొరింగ అంటే ఏమిటి?మనలో చాలా మందికి మొరింగ అంటే ఏమిటో తెలియదు. అవును, మన భారతదేశంలోని అనేక పల్లెటూళ్లలో ఎక్కడ చూసినా దొరికే మునగాకు విదేశాల్లో మోరింగగా ప్రసిద్ధి చెందింది. మునాగ చెట్టు మొక్క యొక్క వివిధ భాగాలు ప్రోటీన్, విటమిన్లు, బీటా-కెరోటిన్, అమైనో-యాసిడ్లు మరియు వివిధ ఫినోలిక్‌లకు మంచి మూలాలు. శ్రావణ మాసం ప్రాముఖ్యత, శ్రావణ మొదటి సోమవారం నాడు పూజా విధివిధానాలు.. యాంటీ బ్యాక్టీరియల్‌గా పనిచేస్తుంది పసుపులో పేటరీగోస్పెర్మిన్ ఉంటుంది, ఇది చుండ్రు, దురద స్కాల్ప్, సోరియాసిస్, ఎగ్జిమా మరియు బ్యాక్టీరియల్ బొబ్బలను యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్‌గా నివారించడంలో సహాయపడుతుంది. జుట్టు కణాల అభివృద్ధి మునగాకులో అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయి, ఇది సెల్ బ్లాక్‌లను నిర్మిస్తుంది, కాబట్టి ఇది జుట్టును పునరుజ్జీవింపజేయడంలో, అలోపేసియాను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది నిద్రాణమైన హెయిర్ ఫోలికల్స్‌ని యాక్టివేట్ చేస్తుంది మరియు తద్వారా బట్టతల ప్రాంతాల్లో జుట్టు పెరుగుదలను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత స్నానం ఎందుకు చేయకూడదు? ప్రమాదాలు ఏమిటి? ఇది బయోటిన్ యొక్క గొప్ప మూలం. బయోటిన్ ఖీఃఅల ఉత్పత్తిని పెంచుతుంది. తద్వారా తలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. ఇది జుట్టు యొక్క టెలోజెన్ దశను ఆలస్యం చేయడం ద్వారా జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు కణాల దీర్ఘాయువును పెంచుతుంది. జుట్టు పెరుగుదలను పెంచుతుంది మునగాకులో ఒమేగా 3 యొక్క గొప్ప మూలం. ఇది జుట్టు పెరుగుదలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జుట్టుకు దీన్ని ప్యాక్ వేసుకున్నప్పుడు, అందులోని ఒమేగా-3 ఎక్కువగా పూత పూయబడి ఉంటుంది. ఇది హెయిర్ షాఫ్ట్ యొక్క కార్టెక్స్‌లోని రంధ్రాలను మూసివేస్తుంది. తద్వారా జుట్టు పోషణను నిలుపుకోవడంలో సహాయపడుతుంది మరియు తేమను పెంచడంలో సహాయపడుతుంది. ఇవన్నీ జుట్టు పెరుగుదలకు చాలా అవసరం మునగాకులో జింక్, విటమిన్ ఎ మరియు ఐరన్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలకు చాలా అవసరం. జింక్ స్కాల్ప్‌లోని ఆయిల్ గ్రంధులను ఆరోగ్యంగా మరియు పోషణతో ఉంచుతుంది. ఇది ప్రధానంగా స్కాల్ప్ వాతావరణాన్ని నిర్వహిస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు అనుకూలంగా ఉండేలా చేస్తుంది. మోరింగా సోప్ వాడటం వల్ల పద్ధతి దాని ప్రయోజనాలను పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. శ్రావణ సోమవారం ఇలా చేస్తే.. డబ్బుకు కొదవ ఉండదు, ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయి జుట్టుకు మునగాకును ఎలా అప్లై చేయాలి? × కొబ్బరి నూనె, జోజోబా నూనె లేదా ఆముదం కలిపి మునగాకు పొడి మిక్స్ చేసి అప్లై చేయవచ్చు. అరగంట తర్వాత తలస్నానం చేసుకోవాలి. ×మునగాకును హెయిర్ ప్యాక్ లా కూడా అప్లై చేసుకోవచ్చు. మునగాకు పొడిని పెరుగు, రోజ్ వాటర్ మరియు రైస్ వాటర్ వంటి ద్రావకంతో కలపాలి. తలకు పట్టించి అరగంట తర్వాత స్నానం చేయాలి. ×తాజా ఆకులను నీటిలో కాసేపు మరిగించాలి. వేడిని ఆపివేసి, నీటిని చల్లబరచండి. షాంపూ చేసిన తర్వాత, ఈ నీటిని మీ తలపై పోయాలి. కొన్ని నిమిషాలు మసాజ్ చేయండి. తర్వాత 15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఇప్పుడు మీ జుట్టును సాధారణ నీటితో కడగాలి. × కొబ్బరి నూనెతో మునగాకుల పొడిని కలపండి. ఈ నూనెను వేడి చేసి మీ జుట్టుకు పట్టించండి. కొన్ని నిమిషాలు మసాజ్ చేయండి. ఈ నూనెను రాత్రంతా మీ జుట్టుకు రాయండి. మరుసటి రోజు షాంపూ. జుట్టు రాలడాన్ని తగ్గించడంలో ఈ ఆయిల్ చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. ×మునగాకును హెయిర్ టోనర్ గా ఉపయోగించవచ్చు. అయితే, ఈ ఆకును నీటిలో మరిగించి, స్ప్రేగా ఉపయోగించడం వల్ల సమాన ప్రయోజనాలు ఉంటాయి. ×దీన్ని జ్యూస్ లేదా రసం రూపంలో తీసుకోవడం కూడా చాలా మేలు చేస్తుంది. × జుట్టు మరియు చర్మ సంరక్షణ కోసం ప్రొటీన్లు మరియు విటమిన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం.

# జూలైలో మీ ఆరోగ్యం ఎలా ఉంటుందో తెలుసా? ఈ 5 రాశుల వారికి రిస్క్ ఎక్కువ...!




వర్షాకాలం వచ్చేసింది, ఇప్పుడు దేశం మొత్తం మండే ఎండల నుండి ఉపశమనం పొందుతోంది. ఏది ఏమైనప్పటికీ, రుతుపవనాలు అనేక ఆరోగ్య సమస్యలను తెచ్చిపెడతాయనే విషయాన్ని కాదనలేము. కడుపునొప్పి నుండి శ్వాసకోశ సమస్యల వరకు, వర్షాకాలంలో అనేక వ్యాధులు మరియు అంటువ్యాధులు సంభవిస్తాయి. జూలై ఫలితాలు ప్రతి రాశిచక్రం యొక్క ఆరోగ్యంలో ఎలాంటి మార్పులు మరియు ప్రభావాలు సంభవిస్తాయో అంచనా వేస్తుంది. వారి ఆహారం మరియు జీవనశైలిలో చిన్న మార్పులు చేయడం ద్వారా ప్రభావాలను ఎలా నిరోధించవచ్చో జ్యోతిషశాస్త్ర అంచనాలు అంచనా వేస్తున్నాయి. ఈ నెలలో మీ ఆరోగ్యం ఎలా ఉండబోతుందో ఈ పోస్ట్ లో చూడొచ్చు. రోజూ ఉదయాన్నే పచ్చి మొలకలు తింటున్నారా?పచ్చి మొలకలు ఇలా తింటే మీ ఆరోగ్యానికి హానికరం, ఎలా తినాలి ఎప్పుడు తినాల మేషరాశి గ్రహాల స్థానాలు మీకు అనుకూలంగా ఉన్నందున ఈ మాసం మంచి మలుపును చూస్తుంది. ఆఫీసు పని మీపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది, కానీ మీరు దానిని నిర్వహించగలరు. చిన్న చిన్న చర్మ సమస్యలు తప్ప ఆరోగ్యం బాగుంటుంది. వృషభం చేయాల్సిన పని చాలా ఉంది మరియు తరచుగా గందరగోళంగా ఉంటుంది. ఓపికతో ప్రతిదీ సరిగ్గా చేయడానికి ప్రయత్నించండి. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ రావచ్చు. మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి మరియు పాల ఉత్పత్తుల యొక్క అధిక వినియోగాన్ని నివారించండి. మిధునరాశి లగ్జరీ ఖర్చులు అధికం. ఆఫీసు వాతావరణం చక్కగా మరియు హాయిగా ఉంటుంది. మొత్తంమీద ఆరోగ్యం బాగుంటుంది. మీ ఆహారంలో ఎక్కువ ఆకుపచ్చ కూరగాయలను చేర్చడానికి ప్రయత్నించండి. 10 ఏబీశ్రీఎ 2023 సోమవారం రాశి ఫలాలు: ఈరోజు ఈ రాశుల వారు ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఖర్చు చేయాలి కర్కాటకరాశి మానసికంగా మీరు తక్కువగా భావించవచ్చు, కానీ ఆర్థికంగా మీకు ఎటువంటి సమస్యలు ఉండవు. ఉద్యోగ జీవితం కూడా బాగుంటుంది. కడుపు ఇన్ఫెక్షన్లు మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చు. బయట తినడం మానేయండి మరియు మాంసాహారానికి దూరంగా ఉండండి. సింహ రాశి మీ ఆదాయం బాగుంటుంది కాబట్టి మీరు సమయాన్ని వెచ్చిస్తారు. వ్యాపార కారణాల వల్ల మాత్రమే మీరు ఈ నెలలో ప్రయాణం చేయాల్సి రావచ్చు. ఈ నెలాఖరులో కడుపు సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చు. మీరు రాగి ఉంగరాన్ని ధరిస్తే, మీరు ఈ అద్భుతమైన ప్రయోజనం పొందుతారు కన్య సూర్యుడు మీకు అనుకూలంగా ఉండటం వలన మీరు కుటుంబం మరియు స్నేహితులతో సంతోషంగా ఉంటారు. ఈ నెలలో కొత్త వాహనం కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఈ నెలలో చిన్న తలనొప్పులు కాకుండా మిమ్మల్ని సంతోషంగా, ఆరోగ్యంగా మరియు ఆరోగ్యంగా ఉంచుతాయి. తులారాశి ఈ నెల పొత్తికడుపులో నొప్పిని తీసుకురావచ్చు, ఇది సరిగ్గా నిర్ధారణ కాకపోవచ్చు. ఆరోగ్యంగా మరియు ఆరోగ్యంగా ఉండటానికి ద్రవాలు త్రాగాలి. మీరు కీటో డైట్‌ని కూడా ప్రయత్నించవచ్చు. వృశ్చిక రాశి ఇది మీకు అనుకూలమైన నెల మరియు పని మరియు వ్యాపారంలో విజయాన్ని ఆశించండి. డిప్రెషన్ లేదా అధిక రక్తపోటు కూడా సంభవించవచ్చు, కానీ అది మెరుగుపడుతుంది. ఎక్కువ పండ్లు మరియు కూరగాయలు తినండి. ధనుస్సు రాశి మీ పనిభారం ఎక్కువగా ఉంటుంది. ఆర్థిక వైఫల్యాలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చు; మార్కెట్ నష్టాలు మిమ్మల్ని ప్రభావితం చేయవచ్చు. కొన్ని పాత వ్యాధులు తిరిగి రావచ్చు, కాబట్టి చాలా శారీరక వ్యాయామాలు చేయడానికి ప్రయత్నించండి. మకరరాశి మీరు మీ కుటుంబం మరియు స్నేహితుల నుండి చాలా ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ నెలలో మీ పూర్వీకుల నుండి ద్రవ్య ప్రయోజనాలను కూడా ఆశించవచ్చు. అంతే కాకుండా స్థానిక ఆస్తులు కూడా లభించే అవకాశం ఉంది. వృద్ధులకు పాద సంబంధిత సమస్యలు రావచ్చు. కుంభ రాశి విద్యార్థులకు ఇది మంచి మాసం. మీరు ఖర్చులను భరించలేనందున కొన్ని బాధ్యతలు కూడా తలెత్తవచ్చు. కోపాన్ని నిర్వహించండి మీ చికాకు స్థాయిలు నిజానికి ఎక్కువగా ఉండవచ్చు. మీనరాశి బృహస్పతి సొంత ఇంట్లో ఉండటం వల్ల అన్ని రంగాలలో మేలు జరుగుతుంది. జీవనశైలి మార్పులు ఆరోగ్యంపై కొంత ప్రభావం చూపుతాయి. కాబట్టి సమయానికి నిద్రపోండి, విశ్రాంతి తీసుకోండి మరియు ఎక్కువ పని చేయకండి. కొన్ని చిన్న దగ్గు మరియు జలుబు లేదా చెవి సంబంధిత రుగ్మతలు చిన్నవిగా ఉండవచ్చు.

# ఈ వస్తువులు చేజారాయంటే.. దురదృష్టాన్ని నెత్తిన పెట్టుకున్నట్లే!



కొన్ని కొన్ని సార్లు మన చేతిలో ఉన్నవి అనుకోకుండా జారి పడిపోతుంటాయి. ఎంత జాగ్రత్తగా పట్టుకున్నా సరే కింద పడిపోతుంటాయి. అయితే ఇవి మనం కావాలని చేయకపోయినప్పటికీ.. వీటి వల్ల కల్గే ఫలితాలను అనుభవించాల్సి వస్తుంది. మనం చేసే ఈ చిన్న తప్పులే కొన్ని సార్లు మన జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయి. పెద్ద పెద్ద సమస్యలకు దారి తీస్తాయి. గాజు గ్లాసు పట్టుకున్నప్పుడు ఎంత జాగ్రత్తగా వ్యవహరిస్తామో వంట గదిలో ఉండే కొన్ని వస్తువుల విషయంలోనూ అంతే జాగ్రత్తగా ఉండాలని జ్యోతిష్య శాస్త్ర నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చేతిలో నుంచి కొన్ని వస్తువులు జారి పడిపోతే మీ భవిష్యత్తుకు ఓ హెచ్చరిక అని వాస్తు పండితులు వివరిస్తున్నారు. ఒకవేళ ఈ వస్తువులు కనుక జారి పడిపోతే మీ జీవితంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయని అంటున్నారు. ఒకరి చేతి నుంచి ఏదైనా వస్తువు కింద పడితే ఎలాంటి అశుభం జరుగుతుందో మనం ఇప్పుడు తెలుసుకుందాం. సోమవారం రాశి ఫలాలు: ఈరోజు ఈ రాశుల వారు ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఖర్చు చేయాలి 1. ఉప్పు పడిపోకూడదు: చాలా మంది వంట చేస్తుండగా... ఉప్పు చేజారుతుంటుంది. కానీ ఇది చాలా తప్పు. ఉప్పు లక్ష్మీ దేవికి ప్రతిరూపం. శనిబాధలు తొలగించుకునేందుకు చాలా మంది ఉప్పును దానం చేస్తుంటారు. అలాంటి ఉప్పు చే?రిదంటే రానున్న కొద్ది రోజుల్లో డబ్బుకు కొరత ఏర్పడతుందని అర్థం. అంటే త్వరలోనే ఆ ఇంట్లో ఆర్థిక సమస్యలు వస్తాయని సూచన. అలాగే ఎక్కువ మొత్తంలో ఉప్పు ఒలికిపోతే పతనానికి దగ్గరగా ఉన్నారని.. అప్రమత్తంగా ఉండాలనే హెచ్చరిక అని కూడా చెబుతుంటారు. 2. పాలు ఒలికిపోకూడదు: చేతిలోంచి పాలు కిందపడిపోకూడదు. ఇలా కనుక జరిగితే కుటుంబంలో ఆందోళనకర పరిస్థితులు ఏర్పడుతాయని చెబుతుంటారు. పాలు చిందించడమంటే ఇబ్బందులు, కుటుంబ సభ్యుల మధ్య విబేధాలకు సూచన అని వాస్తు పండితులు వివరిస్తున్నారు. అయితే గృహ ప్రవేశం రోజు పాలు పొంగితే మంచిదే అనే అనుమానం వస్తోంది... గృహ ప్రవేశం రోజు పాలు పొంగిస్తే చాలా మంచిదే. కానీ తరచుగా అలాగే జరగడం, పాలు చేజారడం జరిగితే మాత్రం కుటుంబంలో ప్రతికూల శక్తి పెరుగుతుంది. 3. నల్లమిరియాలు: వంటింట్లో ఉండే నల్ల మిరయాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి పొరపాటున చేజారినా రాబోయే రోజుల్లో మీ సన్నిహితులు అనారోగ్య సమస్యలతో బాధపడే అవకాశం ఉండొచ్చు. జీతం పెరిగి ఆదాయం రెట్టింపు కావాలంటే.. ఈ వాస్తు చిట్కాలు పాటించండి 4. ఆహారం కిందపడొద్దు: కడుపు నింపే ఆహార ధాన్యాలైన బియ్యం, పప్పులు, పిండి వంటివి అస్సలే చేజారకూడదు. ఇవి కిందపడితే అన్నపూర్ణాదేవిని అవమానించినట్లే. పొరపాటున ఇవి కింద పడ్డాయంటే ఆర్థిక ఇబ్బందులు మిమ్మల్ని ఆవరించబోతున్నాయని అర్థం. అందుకే ఆహారం తినే ముందు మొదటి ముద్దను కళ్లకు అద్దుకొని తినాలి. పెట్టి అన్నం మొత్తాన్ని పూర్తిగా తినేయాలి. ఒకవేళ తరచుగా అన్నం విడిచి పెడుతుంటే మాత్రం రానున్న రోజుల్లో ఆర్థిక, ఆహార ఇబ్బందులు తప్పవని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు. 5. పూజాఫలకం; పూజా ఫలకం కిందపడిందంటే అస్సలు మంచిది కాదని పురాణాల్లో ప్రస్తావించారు. ఇలా కనుక జరిగిందంటే కుటుంబంలో పెద్ద సంక్షోభం ఏర్పడబోతుందని అర్థం. అలాంటి సందర్భాల్లో దేవుడి దగ్గర దీపం వెలిగించి ఆ సంక్షోభాన్ని తొలగించమని దేవుడిని కోరుకోవాలి.

# స్త్రీలు స్నానం చేయకుండా ఈ పనులు చేస్తే లక్ష్మీ ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది

సంతోషకరమైన, సాఫీగా సాగిపోయే జీవితం కావాలానే అందరూ కోరుకుంటారు. అందుకోసమే కష్టపడతారు, తాపత్రయ పడతారు. హాయిగా, ఏ బాదరాబందీ లేకుండా, కష్టనష్టాలు ఎదురవకుండా ఉండాలని దేవుళ్లను ప్రార్థిస్తూ ఉంటారు. పూజాది కార్యక్రమాలు చేయడం, మొక్కులు చెల్లించుకోవడం, ఇంట్లో పూజలు నిర్వహించడం, తీర్థయాత్రలకు వెళ్లడం లాంటివన్నీ.. జీవితంలో ఏ లోటు లేకుండా హాయిగా, సంతోషంగా జీవించాలన్న కోరికతో చేసేవే. అయితే కొన్ని తెలిసీ తెలియక చేసే తప్పుల వల్ల ప్రతికూల ఫలితాలు వస్తాయి. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పే కాబట్టి.. ఆయా తప్పులను నివారించడం ముఖ్యం. ఇంటికి దీపం ఇల్లాలు అంటారు. ఇంట్లో స్త్రీలు సంతోషంగా ఉంటే ఆ ఇంట్లో లక్ష్మీదేవి కొలువుదీరుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. అలాంటి స్త్రీలు పొరపాటున కూడా కొన్ని తప్పులు చేయకూడదని వాస్తు శాస్త్రం చెబుతోంది.2023 సోమవారం రాశి ఫలాలు: ఈరోజు ఈ రాశుల వారు ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఖర్చు చేయాలి కొందరు మహిళలు ఇతర పనుల్లో బిజీగా ఉండటం వల్ల ఉదయం వేళ స్నానం చేయరు. స్నానం చేయకుండానే చాలా పనులు చక్కబెట్టేస్తుంటారు. అయితే కొన్ని రకాల పనులను స్నానం చేయకముందే చేయడం వల్ల లక్ష్మీదేవి ఆగ్రహిస్తుంది. ఆ పనులు ఏమిటో ఇప్పుడు చూద్దాం. డబ్బు ముట్టుకోవద్దు: డబ్బును, సంపదను లక్ష్మీదేవికి ప్రతిరూపంగా పరిగణిస్తారు. అందుకే డబ్బు కింద పడ్డా, కాళ్లు తగిలినా మొక్కుతుంటారు. అలా లక్ష్మీ దేవికి ప్రతిరూపమైన డబ్బును స్నానం చేయకముందు ముట్టుకోవద్దని శాస్త్రాలు చెబుతున్నాయి. ఇలా చేయడం వల్ల లక్ష్మీ దేవి ఆగ్రహిస్తుందట. లక్ష్మీదేవి ఆగ్రహం వల్ల ఇంట్లో ఆర్థిక సమస్యలు వస్తాయి. దరిద్రం వస్తుంది. అందుకే స్త్రీలు ఉదయం వేళ నిద్రలేచి స్నానాది కార్యక్రమాలు పూర్తి చేసుకున్న తర్వాతే పనులు ప్రారంభించాలని పెద్దలు చెబుతుంటారు. స్నానం చేయకముందు డబ్బు ముట్టుకోవద్దని అనడం వెనక కారణం ఇదే. స్నానం చేయకుండా తులసిని తాకొద్దు: తులసీ మొక్క లక్ష్మీ దేవికి ప్రతిరూపం. ఇంట్లోని తులసి పెంచడం, పూజించడం చాలా పవిత్రమైన కార్యంగా భావిస్తారు. రోజూ ఉదయం పూజ చేసిన అనంతరం తులసి మొక్కకు నీరు పోయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఉదయం స్నానం చేసిన తర్వాత పూజాది కార్యక్రమాలు పూర్తి చేసుకుని తులసి మొక్కకు నీళ్లు పోయాలి. ఇది నియమం. జీతం పెరిగి ఆదాయం రెట్టింపు కావాలంటే.. ఈ వాస్తు చిట్కాలు పాటించండి సాయంత్రం వేళ నీళ్లు పోసే ముందు కూడా శుభ్రంగా కాళ్లు, చేతులు కడుక్కొని బొట్టు ధరించి అనంతరం తులసి మొక్కకు నీళ్లు పోయాలి. స్నానం చేయకుండా తులసికి నీళ్లు పోయడం, తులసి ఆకులను తాకడం నిషిద్ధం. ఇలా చేయడం వ్ల లక్ష్మీదేవి ఆగ్రహిస్తుందని పండితులు హెచ్చరిస్తున్నారు. జుట్టు దువ్వడం: తలస్నానం చేసే ముందు జుట్టు దువ్వుకుంటున్నారా.. చాలా మంది తలస్నానం చేసే ముందు జుట్టు దువ్వుకుంటుంటారు. కానీ ఇలా చేయడం ఏమాత్రం మంచిది కాదని వాస్తు శాస్త్రం చెబుతోంది. ఇంట్లో జుట్టు విరబూసుకుని దువ్వుకోవడం వల్ల దారిద్ర్యం వస్తుందని అంటారు. ఇలా చేయడం ప్రతికూల శక్తులను ఆకర్షిస్తుందని వాస్తు శాస్త్రం చెబుతోంది. అలాగే లక్ష్మీదేవి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అంటారు. అందుకే స్త్రీలు తలస్నానం చేసిన తర్వాత మాత్రమే జుట్టు దువ్వుకోవాలని శాస్త్రం చెబుతోంది. వంటగదిలోకి వెళ్లడం: ఈ రోజుల్లో స్నానం చేయకుండానే వంటగదిలోకి వెళ్లడం, అల్పాహారం చేయడం లాంటివి చేస్తున్నారు. ఉదయం వేళ నిద్రలేచి స్నానం చేశాకే వంటగదిలోకి వెళ్లి వంట చేయాలంటే శ్రమతో కూడుకున్న వ్యవహారం కావడంతో చాలా మంది స్నానం చేయకుండానే వంట మొదలు పెడుతున్నారు.



# విండీస్‌లో కొత్త నీరెక్కువ.. మరి భారత్‌కు పోటీ ఇవ్వగలదా..?



"మా జట్టులోని యువ ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారు. తప్పకుండా భారత్‌కు పోటీనిస్తాం" ఇవీ విండీస్ మెంటార్ బ్రియాన్ లారా వ్యాఖ్యలు.జట్టులోని ఆటగాళ్లను ఉత్సాహపరచడానికి, మానసికంగా ధైర్యం నింపడానికే లారా అలా వ్యాఖ్యానించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఎందుకంటే ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటింగ్ లైనప్ కలిగిన భారత్‌ను ఎదుర్కోవడం తేలికైన విషయమేం కాదు. విండీస్ స్క్వాడ్‌లోనూ పేరొందిన ప్లేయర్లూ తక్కువే. అలాంటి వెస్టిండీస్ టీమ్ భారత్‌కు పోటీనివ్వగలదా..? మరి విండీస్‌తో ఆడటం వల్ల టీమ్‌ఇండియాకు కలిగే ప్రయోజనాలు ఏంటో ఓ సారి పరిశీలిద్దాం..ఇప్పటి వరకు ఇరు జట్లు 98 టెస్టుల్లో తలపడ్డాయి. ఇందులో భారత్ 22 మ్యాచ్‌లు, విండీస్ 30 మ్యాచుల్లో గెలిచాయి. మిగిలిన 46 డ్రాగా ముగిశాయి. ఇదంతా గతం.. 1990ల వరకు విండీస్ జట్టంటే ప్రత్యర్థికి వణుకు పుట్టేదే. రిచర్డ్స్, క్లైవ్‌లాయిడ్, సోబెర్స్, గ్రీనిడ్జ్, అంబ్రోస్, కోట్నీ వాల్ష్ వంటి భీకరమైన బ్యాటర్లు, బౌలర్లు ఆ జట్టులో ఉండేవారు. ఆ తర్వాత చంద్రపాల్, లారా, జిమ్మీ ఆడమ్స్, కార్ల్ హూపర్, శర్వాన్, బ్రావో, గేల్, రామ్‌దిన్ వంటి ఆటగాళ్లు విండీస్ క్రికెట్ చరిత్రను కొనసాగించారు. ఇప్పుడు మాత్రం దాదాపు కొత్తవారితోనే మళ్లీ క్రికెట్‌ను ఆడుతున్నట్లుగా విండీస్ పరిస్థితి తయారైంది.విండీస్ జట్టులో నలుగురు మాత్రమే భారత క్రికెటర్లకు పరిచయమున్న క్రికెటర్లు. వారిలో కెప్టెన్ క్రెయిగ్ బ్రాత్‌వైట్ (85 టెస్టులు), జాసన్ హోల్డర్ (65 టెస్టులు), అల్జారీ జోసెఫ్ (28 టెస్టులు), కీమర్ రోచ్ (77 టెస్టులు) ఉన్నారు. బ్లాక్‌వుడ్ కూడా 54 టెస్టులు ఆడినప్పటికీ.. మనకు కొంచెం కొత్తే. ఇక భారీకాయుడు రకీమ్ కార్న్‌వాల్ ఆడింది తక్కువ మ్యాచ్‌లే కానీ ఫేమస్ అయిపోయాడు. అల్జారీ, కీమర్, జాసన్‌లను ఎదుర్కోవడం భారత బ్యాటర్లకు పరీక్షే. మిగతా ఆటగాళ్లు ఎలా ఆడతారనేది టీమ్‌ఇండియా అంచనా వేయడం కష్టమే. కాబట్టి, భారత ఆటగాళ్లు తేలికగా తీసుకోకుండా ఆడితేనే విజయం సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉ ంటుందొొత్త ఆటగాళ్లతో కూడిన విండీస్‌తో తలపడటం వల్ల భారత్‌కు కలిగే ప్రయోజనం ఏంటనేది సగటు క్రికెట్ అభిమానికి వచ్చే సందేహం. టీమ్‌ఇండియా జట్టులో అనుభవజ్ఞులే ఎక్కువ. అలాగే యువ క్రికెటర్లకూ ఈసారి అవకాశం దక్కింది. రోహిత్, గిల్, విరాట్, రహానె వంటి సూపర్ బ్యాటర్లతోపాటు యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్, శ్రీకర్ భరత్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. తుది జట్టులోకి వచ్చే యంగ్ క్రికెటర్లకు ఇదొక మంచి ఛాన్స్. సిరాజ్ నేతృత్వంలోని పేస్ దళంలో జయ్‌దేవ్ ఉ నద్కత్, నవ్‌దీప్ సైని, ముకేశ్ కుమార్ ఉన్నారు.తమను నిరూపించుకుని తదుపరి సిరీస్‌ల కోసం రేసులో ఉండేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఛెతేశ్వర్ పుజారా ఈ సిరీస్‌కు దూరమైన సంగతి తెలిసిందే. ఓ రెండేళ్లలో సీనియర్లు ఒక్కొక్కరు ఆటను వదిలేసే అవకాశం నేపథ్యంలో వారికి ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు ఈ సిరీస్ చక్కగా ఉపయోగపడుతుంది. అలాగే కెప్టెన్ రోహిత్ శర్మ తన ఫామ్‌ను అందిపుచ్చుకోవడానికి టెస్టు సిరీస్‌ను వినియోగించుకోవాలి. లేకపోతే భవిష్యత్తులో అతడిపై వేటు పడే అవకాశాలూ లేకపోలేదు. ఇక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023 -25 సీజన్‌లోనూ ఫైనల్‌కు చేరాలంటే విజయాలు సాధించడం ముఖ్యం.భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అరుదైన ఘనతలోకి చేరనున్నాడు. తుది జట్టులో విండీస్ ఆటగాడు త్యాగ్‌నారాయణ్ చంద్రపాల్ వస్తే.. తండ్రీకుమారుడితో ఆడిన ఆటగాడిగా విరాట్ మారతాడు. పన్నెండేళ్ల కిందట తొలిసారి టెస్టుల్లోకి అడుగు పెట్టినప్పుడు విరాట్ విండీస్ ఆటగాడు శివనారాయణ్ చంద్రపాల్‌తో ఆడాడు. ఇప్పుడు త్యాగ్‌నారాయణ్‌తో కూడా కలిసి ఆడితే విరాట్ కోహ్లీ క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్ సరసన చేరతాడు. 1992లో ఆసీస్ మాజీ ఆటగాడు జెఫ్ మార్ష్‌తో తలపడిన సచిన్.. 2011/12 సమయంలోఆయన కుమారుడు షాన్ మార్ష్‌తో కూడా ఆడటం విశేషం.భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, అజింక్య రహానె, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శ్రీకర్ భరత్, ఇషాన్ కిషన్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్, జయ్‌దేవ్ ఉనద్కత్, నవ్‌దీప్ సైని, ముఖేశ్ కుమార్.

విండీస్: క్రెయిగ్ బ్రాత్‌వైట్ (కెప్టెన్), జెర్మైన్ బ్లాక్‌వుడ్ (వైస్ కెప్టెన్), అలిక్ అథనేజ్, త్యాగ్‌నారాయణ్ చంద్రపాల్, రఖీమ్ కార్న్‌వాల్, జోష్వా ద సిల్వా, షనోన్ గాబ్రియల్, జేసన్ హోల్డర్, అల్జారి జోసెఫ్, కిర్క్ మెకంజీ, రేమన్ రీఫర్, కీమర్ రోచ్, జోమెల్ వారికన్ రిజర్వ్ ఆటగాళ్లు: టెవిన్ ఇమ్లాచ్, అకీమ్ జోర్డాన్.

# ఇప్పటికీ కుర్రాడినే.. ఆ స్థానంలో ఆడటం సవాలే: రహానె



దేశవాళీ క్రికెట్, ఐఎల్‌లో అదరగొట్టేసిన అజింక్య రహానెకు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ (చిఅ ఈతినిజీశ్రీ 2023)లో ఆడే అవకాశం దక్కింది.అందులోనూ ఉత్తమ ప్రదర్శన ఇవ్వడంతో విండీస్‌తో టెస్టు సిరీస్‌కు (చిఏ లబ ఎఔఅ) ఎంపిక కావడమే కాకుండా మళ్లీ వైస్ కెప్టెన్‌గా నియమిస్తూ సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకోవడం విశేషం. బుధవారం నుంచి విండీస్‌తో డొమినికా వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ క్రమంలో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అజింక్య రహానె మాట్లాడాడు. అంతకుముందు కెప్టెన్ రోహిత్ శర్మ రిపోర్టర్‌గా మారి రహానెను ప్రశ్నలు అడిగాడు. సీనియర్‌గా యువ క్రికెటర్లకు ఎలాంటి సూచనలు ఇస్తావని రహానెను రోహిత్ ప్రశ్నించాడు. దీంతో జట్టులోకి పునరాగమనం, వైస్ కెప్టెన్సీ, యువ క్రికెటర్ల గురించి రహానె వివరించాడు.అద్భుతమైన సన్నద్ధతతో విండీస్‌తో టెస్టు సిరీస్ కోసం ఎదురు చూస్తున్నాం. జట్టులోని ఆటగాళ్లం ప్రాక్టీస్ మ్యాచ్ కూడా సరదాగా ఆడేశాం. అయితే, విండీస్‌ను తేలిగ్గా తీసుకోం. గత కొన్నేళ్లుగా వారి సొంతమైదానంలో మంచి ప్రదర్శన ఇస్తోంది. మరీ ముఖ్యంగా టెస్టుల్లో కఠిన సవాల్ ఉంటుందని భావిస్తున్నాం. మా గేమ్ ప్లాన్‌తో వంద శాతం శ్రమించి విజేతగా నిలుస్తాం. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజన్‌ను ఘనంగా ప్రారంభిస్తాం.యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌కు జాతీయ జట్టులోకి పిలుపు రావడం ఆనందంగా ఉంది. దీని కోసం చాలా కఠినంగా శ్రమించాడు. ముంబయి తరఫున దేశవాళీ క్రికెట్‌లోనూ, ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు కీలక బ్యాటర్‌గా ఎదిగాడు. అతడు బ్యాటింగ్ తీరు అద్భుతం. అయితే, ఈ సందర్భంగా అతడికి చేసే సూచన ఒక్కటే.. తన బ్యాటింగ్‌ను మెరుగుపర్చుకుంటూ స్వేచ్ఛగా ఆడాలని చెబుతా. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడుతున్నామనే ఒత్తిడిని దరిచేరనీయకూడదు.జట్టులో మూడో స్థానం చాలా కీలకమైంది. ఛెతేశ్వర్ పుజారా గైర్హాజరీలో అక్కడ ఆడే వారికి మంచి అవకాశం దొరినట్లే. అయితే, వన్‌డౌన్‌లో నేను గతంలోనూ మంచి ఇన్నింగ్స్‌లే ఆడాను. వైస్ కెప్టెన్‌గా నాలుగైదేళ్లు బాధ్యతలు నిర్వర్తించా. మళ్లీ ఇప్పుడు జట్టులోకి వైస్ కెప్టెన్‌గా తిరిగి రావడం ఆనందంగా ఉంది. ఇప్పటికీ నేను కుర్రాడినే. నాలో చాలా క్రికెట్ మిగిలే ఉంది. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో రాణించా. దేశవాళీ క్రికెట్‌లోనూ నాణ్యమైన ఆటతీరును కనబరిచా. ఇప్పుడు నా ఆటను ఎంజాయ్ చేస్తున్నా. భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించడం లేదు. ప్రతి మ్యాచ్ కీలకమే అని రహానె వెల్లడించాడు.

# వెస్టిండీస్‌తో తొలి టెస్టు.. ఆ ఇద్దరికీ నో ఛాన్స్! ఆంధ్ర ఆటగాడి వైపే మొగ్గు

దాదాపు నెల రోజుల విరామం తర్వాత భారత జట్టు తిరిగి మైదానంలో అడుగుపెట్టనుంది. డొమినికా వేదికగా జూలై 12 నుంచి జరగనున్న తొలి టెస్టులో వెస్టిండీస్‌తో తలపడేందుకు టీమిండియా అన్ని విధాల సిద్ధమైంది.డబ్ల్యూటీసీ సైకిల్ 2023-25లో తొలి విజయమే లక్ష్యమే భారత జట్టు బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో విండీస్‌తో తొలి టెస్టుకు టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌ను భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఎంచుకున్నాడు. తన ఎంచుకున్న జట్టులో ఆల్ రౌండర్లు శార్దూల్ ఠాకూర్, అక్షర్ పటేల్‌కు చోటు దక్కలేదు. అదే విధంగా యువ ఆటగాడు యశస్వీ జైశ్వాల్‌కు భజ్జీ చోటిచ్చాడు. మరోవైపు వికెట్ కీపర్‌గా కిషన్‌కు కాకుండా ఆంధ్ర వికెట్ కీపర్ బ్యాటర్ శ్రీకర్ భరత్ వైపే భజ్జీ మొగ్గు చూపాడు.హర్భజన్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ.. "వెస్టిండీస్‌తో జరిగే తొలి టెస్టులో భారత ఇన్నింగ్స్‌ను రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్ ప్రారంభించాలి. మూడో స్థానంలో యువ ఆటగాడు జైశ్వాల్‌కు అవకాశం ఇవ్వాలి.

అయితే చాలా మంది ఓపెనర్‌గా గిల్‌ను కాకుండా జైశ్వాల్‌ను పంపాలని అభిప్రాయపడుతున్నారు. నావరకు అయితే అది సరైన నిర్ణయం కాదు.ఎందుకంటే గిల్ ఓపెనర్ వచ్చి ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. అతడు ఆ స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. కాబట్టి అతడి స్థానాన్ని మార్చి ఏకగ్రాతను దెబ్బ తీయవద్దు. ఇక నాలుగు, ఐదు స్థానాల్లో వరుసగా కోహ్లి, రహానే బ్యాటింగ్‌కు వస్తారు. అందులో ఎటువంటి మార్పు ఉండదు. ఇక ఆరో స్థానంలో రవీంద్ర జడేజా వస్తాడు.ఏడో నెంబర్‌లో కేఎస్ భరత్ లేతా అశ్విన్ ఆడతారు. ఒకవేళ అశ్విన్‌ను ముందుగా పంపితే భరత్ 8వ స్థానంలో ఆడతాడు. ఆ తర్వాత మహమ్మద్ సిరాజ్ ఉంటాడు. అదే విధంగా దేశీవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన జయదేవ్ ఉ నద్కట్‌కు అవకాశం ఇవ్వాలి. జట్టులో ఐదో పేసర్‌గా ముఖేష్ కుమార్‌ను తీసుకోవాలి" అని చెప్పుకొచ్చాడుహర్భజన్ ఎంచుకున్న జట్టు: రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, అజింక్యా రహానే, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, శ్రీకర్ భరత్, మహమ్మద్ సిరాజ్, జయదేవ్ ఉనద్కత్, ముఖేష్ కుమార్

# విండీస్‌తో మ్యాచ్‌లు.. ఎప్పుడు, ఎక్కడ చూడాలంటే?




ఇంటర్నెట్ డెస్క్: డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి తర్వాత దాదాపు నెలరోజులపాటు విశ్రాంతి తీసుకున్న టీమ్‌ఇండియా క్రికెటర్లు త్వరలో తిరిగి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడనున్నారు.

ప్రస్తుతం భారత జట్టు వెస్టిండీస్ (పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. కరేబియన్ జట్టుతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. టీ20 సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌లు అమెరికాలోని ఫ్లోరిడాలో నిర్వహించనున్నారు. మిగతా అన్ని మ్యాచ్‌లు విండీస్‌లోనే జరగనున్నాయి. టెస్టు మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతాయి. వన్డేలు రాత్రి 7:00 గంటలకు మొదలుకానున్నాయి. టీ20ల విషయానికొస్తే.. రాత్రి 8 గంటలకు ప్రారంభంకానున్నాయి. టెస్టులు, వన్డేల్లో భారత జట్టుకు రోహిత్ శర్మ నాయకత్వం వహిస్తాడు. టీ20ల్లో సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్య చూసుకుంటాడు.అన్ని మ్యాచ్‌లను దూరదర్శన్ నెట్‌వర్క్ అయిన డీడీ స్పోర్ట్స్ ఛానల్‌లో మ్యాచ్‌లను ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షించొచ్చు. డిజిటల్‌గా అయితే జియో సినిమా, ఫ్యాన్‌కోడ్ (ఈజీనిఅనీటవ) యాప్‌లలో చూడొచ్చు. రెండు టెస్టుల సిరీస్‌తో ఇరు దేశాల మధ్య టెస్టు మ్యాచ్‌ల సంఖ్య 100కు చేరుతుంది. ఇప్పటివరకు భారత్, వెస్టిండీస్ 98 టెస్టులు ఆడగా.. 22 మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా, 30 మ్యాచ్‌ల్లో విండీస్ గెలుపొందాయి. మిగిలిన 46 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. కరేబియన్ జట్టుతో భారత్ ఇప్పటివరకు 139 వన్డేలు ఆడింది. 70 మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా విజయం సాధించగా.. 63 మ్యాచ్‌ల్లో విండీస్ నెగ్గింది. రెండు మ్యాచ్‌లు టైగా ముగియగా.. నాలుగింటిలో ఫలితం తేలలేదు. ఇరుదేశాలు 25 టీ20 మ్యాచ్‌ల్లో తలపడగా.. భారత్ ఏకంగా 17 మ్యాచ్‌ల్లో విజయఢంకా మోగించగా.. విండీస్ 7 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు.

టెస్టులకు భారత జట్టు:రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, అజింక్య రహానె, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శ్రీకర్ భరత్, ఇషాన్ కిషన్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్, జయ్‌దేవ్ ఉనద్కత్, నవ్‌దీప్ సైని, ముఖేశ్ కుమార్.

వన్డేలకు భారత జట్టు:

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, శార్దూల్ ఠాకూర్, యుజ్వేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, జయ్‌దేవ్ ఉనద్కత్, ఉమ్రాన్ మాలిక్,
మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్.

టీ20లకు భారత జట్టు:హార్దిక్ పాండ్య (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, అక్షర్ పటేల్, ఇషాన్ కిషన్, సంజు శాంసన్, యుజ్వేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ఉమ్రాన్ మాలిక్, అవేశ్ ఖాన్, ముఖేశ్ కుమార్.

వెస్టిండీస్ జట్టు:

క్రెయిగ్ బ్రాత్‌వైట్ (కెప్టెన్), జెర్మైన్ బ్లాక్‌వుడ్ (వైస్ కెప్టెన్), అలిక్ అథనేజ్, త్యాగ్‌నారాయణ్ చందర్‌పాల్, రఖీమ్ కార్న్‌వాల్, జోష్వా ద సిల్వా, షనోన్ గాబ్రియల్, జేసన్ హోల్డర్, అల్జారి జోసెఫ్, కిర్క్ మెకంజీ, రేమన్ రీఫర్, కీమర్ రోచ్, జోమెల్ వారికన్ రిజర్వ్ ఆటగాళ్లు: టెవిన్ ఇమ్లాచ్, అకీమ్ జోర్డాన్.

వెస్టిండీస్ తొలి టెస్టుకు మాత్రమే జట్టును ప్రకటించింది. మిగతా మ్యాచ్‌లకు జట్లను ప్రకటించాల్సి ఉంది.

టెస్టు సిరీస్


జులై 12-16 తొలి టెస్టు (డొమినికా)జులై 20-24 రెండో టెస్టు (ట్రినిడాడ్)వన్డే సిరీస్‌జులై 27 మొదటి వన్డే (బార్బడోస్)జులై 29 రెండో వన్డే (బార్బడోస్)ఆగస్టు 01 మూడో వన్డే (ట్రినిడాడ్)టీ20 సిరీస్‌ఆగస్టు 03 తొలి టీ20 (ట్రినిడాడ్)ఆగస్టు 06 రెండో టీ20 (గయానా)ఆగస్టు 08 మూడో టీ20 (గయానా)ఆగస్టు 12 నాలుగో టీ20 (ఫ్లోరిడా)ఆగస్టు 13 ఐదో టీ20 (ఫ్లోరిడా)

# విరాట్‌కు మళ్లీ టెస్టు కెప్టెన్సీ? మాజీ చీఫ్ సెలక్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు!

టీమ్‌ఇండియా  టెస్టు జట్టు సారథ్య బాధ్యతలపై మళ్లీ చర్చ ఊపందుకుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ) ఫైనల్‌లో వ్యక్తిగతంగానూ, జట్టును నడిపించడంలో కెప్టెన్ రోహిత్ శర్మ విఫలమయ్యాడనే విమర్శలు వచ్చాయి.అతడిని తప్పించి మరొకరిని కెప్టెన్‌గా నియమించాలనే డిమాండ్లూ వస్తున్న నేపథ్యంలో.. భారత మాజీ క్రికెటర్, మాజీ చీఫ్ సెలక్టర్ ఎంఎస్కే ప్రసాద్ కీలక సూచనలు చేశాడు. రోహిత్ శర్మను తప్పిస్తే.. అతడి స్థానంలో మళ్లీ విరాట్ కోహ్లీకే ) అవకాశం ఇవ్వాలని సూచించాడు. అలా చెప్పడానికి అజింక్య రహానెను ఉదాహరణగా చూపిస్తూ ఎంఎస్కే వివరించాడు."విరాట్ కోహ్లీకి ఎందుకు అవకాశం ఇవ్వకూడదు? అజింక్య రహానె జట్టులోకి తిరిగి వచ్చి వైస్ కెప్టెన్ అయ్యాడు. కాబట్టి విరాట్ కెప్టెన్సీ ఎందుకు చేపట్టకూడదు? అయితే, సారథ్యంపై విరాట్ కోహ్లీ ఏమన్నాకుంటున్నాడో తెలియదు. రోహిత్‌ను కాదని వేరేవారిని నియమించాలని సెలక్టర్లు భావిస్తే మాత్రం విరాట్ వైపు మొగ్గుచూపాలి. ఇక రిషభ్ పంత్ కూడా మంచి ఆప్షనే. కానీ, అతడు ఎప్పుడు తిరిగి వస్తాడో తెలియదు. వచ్చి కుదురుకోవాల్సిన అవసరం ఉంది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ దేశాల్లో మరే ఇతర భారత వికెట్ కీపర్లు చేయని విధంగా పరుగులు సాధించాడు. అతడు మళ్లీ జట్టులోకి వచ్చాక పరిశీలించాలి" అని ప్రసాద్ తెలిపాడు.

పస్తుతం భారత్ విండీస్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడేందుకు సిద్ధమైంది. బుధవారం నుంచి తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ టెస్టు సిరీస్‌లో రోహిత్ వ్యక్తిగతంగా రాణించకపోతే మాత్రం విమర్శలు మరింత తీవ్రమవుతాయి. టెస్టు కెప్టెన్సీ పోవడమే కాకుండా జట్టులో స్థానం కూడా గల్లంతయ్యే ప్రమాదం లేకపోలేదు.






# బేబీ వైష్ణవి వెరీ టాలెంటెడ్..!



షార్ట్ ఫిలిమ్స్ లో నటించిన వారు వెండితెర మీద రాణించడం చాలా అరుదు. యూట్యూబ్ లో ఆల్రెడీ మంచి ఫాలోయింగ్ ఉన్న కొందరు భామలు సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చినా ఎందుకో ఇక్కడ సరైన గుర్తింపు తెచ్చుకోవడంలో వెనుక పడుతున్నారు. ఆల్రెడీ యూట్యూబ్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకున్న చాందిని చౌదరి సిల్వర్ స్క్రీన్ పై సత్తా చాటలేకపోయింది. అయితే వచ్చిన అవకాశాన్ని మాత్రం తన పరంగా ది బెస్ట్ ఇచ్చింది చాందిని అయినా కూడా అమ్మడికి ఆఫర్లు రావట్లేదు. ఇక ఇప్పుడు మరో యూట్యూబ్ హీరోయిన్ సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇస్తుంది.సాయి రాజేష్ డైరెక్షన్ లో ఎస్.కె.ఎన్ నిర్మించిన బేబీ సినిమా లో వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించింది. ఆనంద్ దేవరకొండ మేల్ లీడ్ గా నటించగా సినిమా లో వైష్ణవి చైతన్య డీ గ్లామరస్ గా కనిపిస్తుంది. యూట్యూబ్ సీరీస్ లో హీరోయిన్ గా సూపర్ పాపులర్ అయిన వైష్ణవి చైతన్య బ్లాక్ బస్టర్ వెబ్ సీరీస్ సాఫ్ట్ వేర్ డెవలపర్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ వెబ్ సీరీస్ లో షణ్ముఖ్ జశ్వంత్ తో ఆమె జత కట్టింది. వెబ్ సీరీస్ యూత్ ఆడియన్స్ కి బాగా నచ్చడంతో ఆ సీరీస్ కి మిలియన్ల కొద్దీ వ్యూస్ వచ్చాయి.ఆ తర్వాత సినిమాల్లో చిన్న చిన్న రోల్స్ చేస్తూ వచ్చింది వైష్ణవి చైతన్య. అల్లు అర్జున్ అల వైకుంఠపురము లో సినిమా లో బన్నీ సిస్టర్ గా నటించింది. నాని టక్ జగదీష్ లో కూడా ఛాన్స్ అందుకుంది వైష్ణవి. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ వాలిమై సినిమాలో కూడా వైష్ణవి చైతన్య అవకాశం దక్కించుకుంది. ఇక లీడ్ హీరోయిన్ ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్న వైష్ణవి కి బేబీ రూపం లో లక్కీ ఆఫర్ దొరికింది. సినిమా లో హీరోయిన్ పాత్రకు చాలా స్కోప్ ఉందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది.ఇప్పటివరకు యూట్యూబ్ సీరీస్ లతో అలరించిన వైష్ణవి బేబీ ఇక మీద సిల్వర్ స్క్రీన్ మీద కూడా తన నటన తో ఆకట్టుకోవాలని చూస్తుంది. యూట్యూబ్ సీరీస్ లతోనే తన సోషల్ మీడియా ఫాలోవర్స్ ని దాదాపు 1 మిలియన్ దగ్గరగా చేర్చుకున్న వైష్ణవి చైతన్య ఆఫ్టర్ బేబీ రిలీజ్ ఫాలోవర్స్ సంఖ్య కూడా పెరిగే ఛాన్స్ ఉంది. మొత్తానికి బేబీ తో అమ్మడి ఫేట్ మారబోతుందని చెప్పొచ్చు. బేబీ హిట్ పడితే వైష్ణవికి వరుస ఆఫర్లు వచ్చే ఛాన్స్ ఉంది.



# డబుల్ ఇస్మార్ట్ జాతర షురూ.. పూరి పర్ఫెక్ట్ ప్లాన్

ఇస్మార్ట్ శంకర్ సినిమా తో బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ అందుకున్న రామ్ పోతినేని డేరింగ్ అండ్ డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ మరోసారి అదే తరహా లో మరో సినిమా ను ప్రేక్షకుల కు ముందుకు తీసుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. గతంలోనే వీరి కాంబినేషన్ కు సంబంధించి అనేక రకాల గాసిప్స్ అయితే వచ్చాయి. ఇక ఇస్మార్ట్ శంకర్ కు సీక్వెల్ గా రానున్న ఆ ప్రాజెక్టుకు డబుల్ ఇస్మార్ట్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎప్పుడు స్టార్ట్ చేస్తారు అనే విషయం లో కూడా అధికారికంగా చిత్ర యూనియ్ క్లారిటీ ఇచ్చేసింది. నేడు హైదరాబాద్లో సినిమా ను అధికారికంగా పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా లాంచ్ చేశారు. మరోసారి పూరి జగన్నాథ్ చార్మి కలిసి నిర్మిస్తున్న ఈ సినిమా ప్రేక్షకుల్లో మంచి పాజిటివ్ బజ్ అయితే క్రియేట్ చేసుకుంది. రామ్ కెరీర్ లోనే ఇస్మార్ట్ శంకర్ సినిమా బిగ్గెస్ట్ హిట్గల్ గా నిలువగా పూరి జగన్నాథ్ వరస డిజాస్టర్ లో అందుకుంటున్న టైమ్ లో ఆ సినిమా మంచి బూస్ట్ అయితే ఇచ్చింది.ఇక ఇప్పుడు మరోసారి వీరు మరో బిగ్ సక్సెస్ అందుకునేందుకు స్ట్రాంగ్ గా సిద్ధమయ్యారు. ఇక ఈ ప్రాజెక్టు ను గ్రాండ్ గా లాంచ్ చేయగా ఆ ఈవెంట్లో మొదటి షార్ట్ కు ఛార్మి క్లాప్ కొట్టారు. ఇక దర్శకుడు పూరి మొదటి షాట్ కు డైరెక్షన్ చేయగా రామ్ రామ్ పోతినేని "ఇస్మార్ట్ శంకర్ అలియాస్ డబుల్ ఇస్మార్ట్" అనే డైలాగ్ తో ఆకట్టుకున్నాడు.మొత్తానికి ప్రాజెక్ట్ అయితే అఫీషియల్ గా ప్లాన్ చేసిన దర్శకుడు బిజీ గా మారబోతున్నాడు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ నెల 12వ తేదీ నుంచి మొదలు పెట్టబోతున్నారు. ఇక డబుల్ ఇస్మార్ట్ ఈసారి పాన్ ఇండియా రేంజ్ లోనే తెర పైకి రాబోతోంది. వీలైనంత తొందరగా ఈ సినిమా షూటింగ్ ను పూర్తిచేసి 2024 మహాశివరాత్రి సందర్భంగా మార్చ్ 8వ తేదీన గ్రాండ్ గా విడుదల చేయాల ని ఒక ప్లాన్ కూడా ఫిక్స్ చేసుకున్నారు.ఈ సినిమాతో ఎలాగైనా మంచి సక్సెస్ అందుకొని మళ్ళీ బౌన్స్ బ్యాక్ అవ్వాలి అని పూరి అనుకుంటున్నాడు. మరోవైపు రామ్ కూడా మరో సినిమా తో సక్సెస్ అందుకుని తన మార్కెట్ను పెంచుకోవాలని చూస్తున్నాడు. ఇప్పటికి అతను బోయపాటి దర్శకత్వంలో స్కంద అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఆ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




# కష్టం కాబోతున్న ఆ ఆరు నెలలు : సమంత



స్టార్ హీరోయిన్ సమంత సినిమాలు.. షూటింగ్ లు ఇతర అన్నింటికి కూడా బ్రేక్ తీసుకోబోతున్నట్లుగా అధికారికంగా కన్ఫర్మేషన్ వచ్చేసింది. హీరోయిన్ గా ఆమె చేస్తున్న సినిమాల షూటింగ్స్ ముగింపు దశకు వచ్చాయి. దాంతో కొత్త సినిమాలు కమిట్ అవ్వకుండా ఆరు నెలల పాటు పూర్తి విశ్రాంతి లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.సమంత సోషల్ మీడియాలో రెగ్యులర్ గా తన అభిమానులతో టచ్ లో ఉంటుంది. తాజాగా తన బ్రేక్ విషయాన్ని కూడా స్వయంగా సమంత క్లారిటీ ఇచ్చింది. ఆరు నెలల పాటు బ్రేక్ తీసుకోబోతున్నట్లుగా పేర్కొంది. అంతే కాకుండా ఈ ఆరు నెలలు చాలా కష్టంగా గడవబోతున్నాయి అన్నట్లుగా కూడా పేర్కొంది. హీరోయిన్ గా సమంత ఉన్న బిజీ నేపథ్యంలో ఈ బ్రేక్ తీసుకుందనే వార్తలు వస్తున్నాయి.సిటాడెల్ తో పాటు ఇతర ప్రాజెక్ట్ ల కోసం సమంత చాలా కష్టపడింది. ఆ మధ్య చేతికి అయిన గాయాలు ఇతర పని ఒత్తిడిని సోషల్ మీడియా ద్వారా చూపించిన సమంత ఇప్పుడు ఆరు నెలల బ్రేక్ గురించి సోషల్ మీడియా ద్వారా తెలియజేసిం ది.హీరోయిన్ గా సమంత సిటాడెల్ తో పాటు ఖుషి సినిమా లో కూడా నటిస్తోంది. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న ఖుషి సినిమా పూర్తి అయ్యింది. విడుదలకు రెడీ అవుతోంది. ఆరు నెలల బ్రేక్ తీసుకోబోతున్న సమంత ఖుషి సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటుందా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# చైతూ కోసం గట్టిగానే ప్లాన్ చేస్తున్నారుగా..

అక్కినేని యువ హీరో నాగ చైతన్య కస్టడీ తో డిజాస్టర్ ని ఖాతా లో వేసుకున్నారు. ఇప్పుడు చందూ మొండేటి దర్శకత్వంలో మూవీ చేయడానికి సిద్ధం అవుతున్నారు. గీతా ఆర్ట్స్ ఏకంగా 60 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ మూవీ ని నిర్మించనున్నారు. త్వరలో సినిమా కి సంబందించిన అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ రానున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూవీ కథ నేపథ్యం శ్రీకాకుళం నుంచి పాకిస్తాన్ వరకు తీరప్రాంతం బ్యాక్ డ్రాప్ లో ఉంటుందంట.నాగ చైతన్య ఫిషర్ మెన్ కమ్యూనిటీకి చెందిన వ్యక్తిగా కనిపిస్తాడని టాక్ నడుస్తోంది. నాగ చైతన్య కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గానే దీని ని డిజైన్ చేస్తున్నారని వినికిడి. చైతన్య కూడా ఈ సినిమా లో క్యారెక్టర్ కి తగ్గట్లుగా తనని తాను మార్చుకునే పని లో ఉన్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమాకి సంబంధించి మరో



ఇంటరెస్టింగ్ అప్డేట్ తెరపైకి వచ్చింది.ఈ చిత్రం కోసం మ్యూజిక్ డైరెక్టర్ గా ఏఆర్ రెహమాన్ ని అనుకుంటున్నారంట. ఆయన అయితే పెర్ఫెక్ట్ అని చందూ మొండేటి భావిస్తున్నట్లు టాక్. దేశభక్తి టచ్ ఉండటం తో రెహమాన్ ని తీసుకోవాల ని అనుకుంటున్నారంట. ఒక వేళ ఏ ఆర్ రెహమాన్ కాదంటే నెక్ట్స్ ఆప్షన్ గా అనిరుద్ ని అనుకుంటున్నారు. కచ్చితంగా ఇద్దరి లో ఒకరు కన్ఫర్మ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.అఫీషియల్ గా ఇప్పటి వరకు ఈ మూవీ గురించి ఎలాంటి సమాచారం బయటకి రాకున్నా ఇండస్ట్రీ వర్గాల లో ఇప్పుడు ఈ చిత్రం పైనే ఎక్కువ చర్చ నడుస్తోంది. కార్తికేయ 2తో పాన్ ఇండియా లెవల్ లో బ్లాక్ బస్టర్ కొట్టిన చందూ మొండేటి నాగ చైతన్యతో చేయబోయే సినిమా ద్వారా మరో బిగ్గెస్ట్ హిట్ ని ఖాతాలో వేసుకోవాల ని అనుకుంటున్నారు.దీనికోసమే యూనివర్శల్ అప్పీల్ ఉన్న కథని కంప్లీట్ మాస్ టచ్ తో చెప్పబోతున్నారంట. పీరియాడిక్ జోనర్ లోనే ఈ చిత్రం ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం క్యాస్టింగ్ ఫైనల్ చేసే పని లో చిత్ర యూనిట్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో పూజా కార్యక్రమాలతో మూవీని స్టార్ట్ చేసే వెంటనే షూటింగ్ కి కూడా వెళ్లనున్నారని వినికిడి.

# షారుఖ్ బ్లాస్టింగ్.. ఇది ఆరంభం మాత్రమే



బాలీవుడ్ స్టార్ హీరోల్లో షారుక్ ఖాన్కు ఉన్న క్రేజే వేరు. ఆయనకు ఉన్న అభిమానగణం వేరే లెవల్ అని చెప్పాలి. అయితే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'జవాన్'. తాజాగా ఈ చిత్రం నుంచి అదిరిపోయే సర్ప్రైజ్ వచ్చింది. ప్రివ్యూ పేరుతో 2:12 నిమిషాల గల వీడియోను రిలీజ్ చేసింది మూవీటీమ్.ఈ ప్రచార చిత్రం ఆద్యంతం ఆకట్టుకునే విజువల్స్ భారీ యాక్షన్ సన్నివేశాలు షారుక్ లుక్స్ డైలాగ్స్తో అదిరిపోయింది. మొత్తంగా ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రచార చిత్రం గూస్బంప్స్ తెప్పిస్తుంది. అట్లీ మార్క్ యాక్షన్ ఈ గ్లింప్స్లో కావాల్సినంత ఉంది. తల్లికిచ్చిన మాట. నేరవేరని లక్ష్యం. ఈ రెండింటి కారణంగా ఓ మంచి వ్యక్తి చెడ్డవాడి లాగా ఎందుకు మారాడు.అసలు నిజంగానే చెడ్డవాడిలా మారాడా? లేదంటే అలా ఉంటున్నట్టు నటిస్తున్నాడా? ఒకవేళ చెడ్డవాడిలా నటిస్తే ఎందుకు అలా చేయాల్సి వచ్చింది అనే ఎన్నో ప్రశ్నలతో ఈ ప్రచార చిత్రం ఆకట్టుకుంటోంది. ఇకపోతే ఈ ప్రచార చిత్రంలో షారుక్ పోలీస్ డ్రెస్లో అలాగై ఆర్మ్ ఆఫీసర్గానూ కనిపిస్తున్నారు. అలానే చివర్లో గుండు లుక్లోనూ కనిపించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. 'ఇది ఆరంభం మాత్రమే' 'నేను విలన్ అయితే ఏ హీరో నా ముందు నిలబడలేదు' అంటూ షారుక్ డైలాగ్లుప్రచార చిత్రానికే హైలైట్గా నిలిచాయి. ఇక విజయ్ సేతుపతి పవర్ ఫుల్ లుక్ కూడా బాగుంది. కానీ ఆయన క్యారెక్టర్ను అంతగా రివీల్ చేయలేదు.అయితే ఆయన పాత్ర కెరీర్లో మరో బెస్ట్ రోల్గా మిగిలిపోతుందని అంతా అంటున్నారు. ఇక ప్రచార చిత్రం మధ్యలో దీపికా పదుకొణె యాక్షన్ షాట్ అదిరిపోయింది. నయనతారను స్టైలిష్ ఆఫీసర్గా చూపించారు.ఫైనల్గా ఈ ప్రచార చిత్రం చూసిన అభిమానులు.. బొమ్మ బ్లాక్బస్టర్ అవ్వడం ఖాయమని అంటున్నారు. ఇకపోతే ఇప్పటికే ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ రూ.250 కోట్లకు అమ్ముడుపోయాయని ప్రచారం సాగుతోంది. అందులోనూ ' పఠాన్' వంటి బ్లాక్ బాస్టర్ హిట్ తర్వాత వస్తున్న సినిమా కావడం సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని రెడ్ చిల్లీ ఎంటర్టైనమెంట్స్ బ్యానర్పై షారుక్ భార్య గౌరీ ఖాన్ నిర్మిస్తున్నారు.



## మహా గౌరీ అమ్మవారికి శాకాంబరీ అలంకరణ.



కర్నూలు జూలై 11 విభారె న్యూస్.ఓం శాకాంబరీ దుర్గాయైనమః.పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ, శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ వారల దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఆషాడ మాసం నవమి అశ్విని నక్షత్రం తో కూడిన మంగళవారం సందర్భంగా శ్రీ మహాగౌరీ అమ్మవారికి శాకాంబరీ అలంకరణ చేయడం జరిగినది. ఉదయం శ్రీ దుర్గా, లలిత సహస్రనామ పూర్వకంగా లక్ష కుంకుమార్చన జరిగినది.ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహము పొందారు.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## త్రాగునీటి చెరువులను పరిశీలించిన మురహరి రెడ్డి.



ఎమ్మిగనూరు జులై 11 విభారె న్యూస్.పట్టణం లోని ప్రజలకు త్రాగునీరు అందించే చెరువులను మంగళవారం రోజు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఇంచార్జి కే. ఆర్.మురహరి రెడ్డి పరిశీలించారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి ఎర్రకోట జగన్





ఎమ్మిగనూరు టౌన్ జూలై 11 విభారె న్యూస్ :-ప్రజా సంక్షేమాన్ని కోరుతున్న వైసిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి గద్దెనెక్కిం చాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు 23వ వార్డులో పర్యటించారు వార్డు సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.అనంతరం 11, 12, 15వ వార్డులలోని సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, కుటుంబ ధ్రువీకరణ, జనన ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇతర అంశాలపై సందేహాలు ఉంటే 1902 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, కమిషనర్ గంగిరెడ్డి, కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు







కర్నూలు, జులై 11విభారె న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్ల కోసం 36 గంటల ధర్నా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న అంగన్వాడీలు ధర్నా చౌక్ నుండి ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారుఅంతకుముందు ధర్నా చౌక దగ్గర జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు మద్దతు తెలియజేశారుసిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ ఎం.డి అంజిబాబు మాట్లాడుతూ మీ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు అండగా ఉంటుందని తెలియజేశారు ప్రస్తుతం మీరు చేస్తున్న 36 గంటల ధర్నా ట్రైలర్ మాత్రమేనని జగన్ కనుక మన సమస్యలు పరిష్కారం చేయకపోతేసినిమాచుపించాలని కోరారు రాబోవు కాలంలో నిరవధిక దీక్షలకు సమ్మెలకు సిద్ధంగా ఉండాలని మీరు చేసే ఆందోళనకు సిఐటియుఎల్లప్పుడూ మీ వెంట ఉంటుందని తెలియజేశారుశ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి నిర్మల మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పనిచేసే రిటైర్మెంట్ అవుతున్న సందర్భంలో రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వకుండా అంగన్వాడీలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని రిటైర్మెంట్ బెనిఫిట్స్ వచ్చేంతవరకు మనం ఆందోళన కొనసాగించాల్సిందేనని తెలియజేశారుఎస్ .ఎఫ్ .ఐ .నాయకులు సాయి కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి ఎం.డి ఆనంద్ బాబు మాట్లాడుతూ మీరు కోరుతున్న డిమాండ్స్ చాలా న్యాయమైనవని మీరు చేస్తున్న ఆందోళనకు కెవిపిఎస్ ఎల్లప్పుడు మీ అండగా ఉంటుందని తెలియజేశారు జగన్ ఇచ్చిన హామీ నెరవేర్చడంలో విఫలమైనాడని తెలంగాణ కంటే అదనంగా ఇస్తానని చెప్పి మిమ్మల్ని మోసం చేస్తున్నాడని మీ న్యాయమైన డిమాండ్ పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగించాలని మీ చేసే పోరాటానికి మేము ఎప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారుఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి రమీజాబీ ఆర్పీల సంఘం నాయకులు ఉమాదేవి షబానా మద్దతును తెలియజేశారు ప్రజానాట్యమండలి కళాకారులు మాటల ద్వారా అంగన్వాడీ ఉద్యమానికి సంఘీభావాన్ని తెలియజేశారు జిల్లా కార్యదర్శి రాజు జిల్లా నాయకులు జిల్లా నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారుధర్నా చౌక్ నుండి ప్రదర్శనగా వెళ్లిన అంగన్వాడీ కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు అనంతరం పిడి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ మీ విన్నతులను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు ఎం గోపాల్ ప్రభాకర్ సిఐటియు నగర నాయకులు సాయిబాబా నరసింహులు మహమ్మద్ రఫీ అబ్దుల్లా రామకృష్ణఅంగన్వాడి యూనియన్ నాయకురాలు రుక్మిణమ్మ వెంకటమ్మ గోవర్ధనమ్మ కాంతమ్మ జ్యోతి పద్మా అరుణ విజయ కుమారి బాలదుర్గమ్మ విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే మంత్రివర్గ సమావేశంలో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యపై చర్చించాలి- ఏఐవైఎఫ్







కర్నూలు, జులై 11విభారె న్యూస్ : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ లేక రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని నిరుద్యోగ సమస్యలపై రేపు(12/07/24) జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కర్నూల్ నగరంలోని వివిధ కోచింగ్ సెంటర్లలో, స్టడీ హాల్స్ లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థుల నుండి రాష్ట్ర మంత్రులకు వాట్సాప్ మెసేజ్, టెక్స్ట్ మెసేజ్ పంపించడం పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు కారుమంచి నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య బిసన్న నగర నాయకుల రామచంద్రుడు, హుస్సేన్ అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొని వాట్సాప్ మెసేజ్ పంపించారు ఈ సందర్భంగా శ్రీనివాసులు కారుమంచి మాట్లాడుతూ రాష్ట్రంలో గత 6 సంవత్సరాల డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్న లక్షలాదిమంది నిరుద్యోగులు తీవ్ర నిరాశ నిస్పృహలో ఉన్నారని వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు దాటిన ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారని వారు విమర్శించారు గత సంవత్సరం 6000 ఎస్సై కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి కేవలం అర్హత పత్రిక మాత్రం నిర్వహించి దాంట్లో అర్హత సాధించిన లక్షలాది మంది నిరుద్యోగులు ఫిజికల్ టెస్ట్ కోసం ఎదురు చూస్తా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిరుద్యోగను పెంచి పోషించే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని వారు విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం విడనాడి రాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీ ద్వారా 55 వేల ఉపాధ్యాయ పోస్టులకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, జిల్లాల విభజన నేపథ్యంలో పెరిగిన రెవెన్యూ డివిజన్లను దృష్టిలో ఉంచుకొని గ్రూప్ 1,2, పోస్టుల సంఖ్యను పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా పశు సమర్థత శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ కోసం,రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 20వేల వార్డు సచివాలయ పోస్టుల భర్తీపై 12వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని లేనిపక్షంలో కలిసొచ్చే విద్యార్థి యువజన ప్రజా సంఘాలను కలుపుకొని ఆగస్టు నెలలో సీఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు.

## రాజగోపురం నిర్మాణం కొరకు విరాళం అందజేసిన హైదరాబాదు వాస్తవ్యులు.



కౌతాళం జూలై 11 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపురం నిర్మాణం కొరకు హైదరాబాద్ వాస్తవ్యులు రాజుల సూర్యనారాయణ రెడ్డి, జోష్నా రెడ్డి రాజుల పేరుపై రు.1,00,000/- పునీత్ రెడ్డి రాజుల పేరుపై రు.1,00,000/- ను చెక్కుల రూపం విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్ శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఉపప్రదాన అర్చకులు మహాదేవ స్వామి,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబు ను కలిసిన ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప



కర్నూలు, జులై 11విభారె న్యూస్ : కర్నూలు నగరంలో గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని మంగళవారం విజయవాడలో ని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబు ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప , అంబేద్కర్ యువజన సంగం నాయకుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో ఎంతో మంది గిరిజన బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారికి కాలేజ్ హాస్టల్లేకపోవడంతో ఉన్నత చదువులు చదవలేక గిరిజన బాలికలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు కాబట్టి తక్షణమే ప్రభుత్వం గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## డాక్టర్ స్వామినాథన్ కమిషన్ను అమలుపరచాలి



ఎమ్మిగనూరు టౌన్ జూలై 11 విభారె న్యూస్:-వ్యవసాయం లాభసాటి గా ఉండాలంటే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను కచ్చితంగా అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పంపన గౌడ్, పట్టణ కార్యదర్శి రంగన్న డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపుమేరకు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందని దీన్ని నివారించాలంటే రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలని అందుకుగాను ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.50 సంవత్సరాలు నిండిన రైతు కౌలు రైతులకు మనకు రూ10,000లు పించనుగా ఇవ్వాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం తరహాలో రైతులకు సాగు ఖర్చుల కింద ఎకరాకురూ 10,000 లు సాయం అందజేయాలన్నారు. రూ రెండులక్షల పంట రుణాలను మాఫీ చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను తక్షణం పూర్తి చేయాలన్నారు.రైతు సమస్యలను విస్మరిస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుంకన్న, లక్ష్మన్న, నరసింహులు, ఇస్మాయిల్, శాంతప్పలు తదితరులుపాల్గొన్నారు.

## నందమూరి నగర్ లో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువల కోసం వినతిపత్రం

నంద్యాల మా ప్రతినిధి జూలై 11 విభారె న్యూస్ :-నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ లో జెండా మాను ఎదురుగా శివాలయం వెనుక బాగాన ఉన్న రహదారులలో మెటల్స్ తోలి సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని నందమూరి నగర్ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా గారికి మంగళవారం సమస్యలతో కూడిన వినతిపత్రం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఇచ్చారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నందమూరి నగర్ 1982వ సంవత్సరంలో ఏర్పడింది అంటే ఇప్పటికీ దాదాపు 41 సంవత్సరం అయినది ఇప్పటికీ ఈ ప్రాంతంలో కొన్ని ఏరియాలలో సిసి రోడ్లు లేవు డ్రైనేజీ కాలువలు లేవు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నందమూరి నగర్ కార్యదర్శి ఎస్ హుస్సేన్. నాయక్. ఆదినారాయణ. బాసు. కరిముల్లా. పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190